
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



సంపుటి 16 సంచిక 57 విశాఖపట్నం గురువారం 19 అక్టోబరు 2023 8 పేజీలు వెల : 5.00


## సంపూర్ణ పోషణ కార్యక్రమాన్ని అత్యంత నిశితంగా పర్యవేక్షించాలి: జగన్



తాడేపల్లి: సంపూర్ణ పోషణ కార్యక్రమాన్ని అత్యంత నిశితంగా పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ శాఖపై సీఎం జగన్ బుధవారం సమీక్ష చేపట్టారు. తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వైఎస్ జగన్ మాట్లాడుతూ.. ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో రక్తహీనత, పౌష్టికాహార లోపం ఉన్న వారిని గుర్తించాలని పేర్కొన్నారు. వారందరికీ కూడా పౌష్టికాహారం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మందులు ఇచ్చే బాధ్యతను ఆరోగ్యశాఖ తీసుకుంటుందని.. పౌష్టికాహారం ఇచ్చే బాధ్యతను మహిళా, శిశు సంక్షేమ శాఖ చేపట్టాలని తెలిపారు. రేషన్ పంపిణీపైనా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఇప్పుడు అమలవుతున్న విధానంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు. రేషణ్ నాణ్యత విషయంలో ఎక్కడా లోపాలు ఉండకూడదని చెప్పారు. గర్భిణులు, పిల్లలకు టీకాలు అందించారా? లేదా? అన్నదానిపై పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఒకవేళ టీకాలు మిస్ అయితే వెంటనే వేయించేలా చర్యలు తీసుకోవాలని వెల్లడించారు. ఈ విషయంలో వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రతినెలా కూడా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేయాలని, జీవన శైలిలో మార్పులు కారణంగా వస్తున్న వ్యాధులపై క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. ప్రతినెలా ఒకసారి క్యాంపు నిర్వహించేలా చూడాలని సీఎం జగన్ పేర్కొన్నారు. ఈ సమీక్షకు మంత్రి ఉషశ్రీచరణ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి జి జయలక్ష్మి, ఆర్థికశాఖ కార్యదర్శి కె వి వి సత్యనారాయణ, ఏపీడీడీసీఎఫ్ ఎండీ అహ్మద్ బాబు, పాఠశాల విద్యాశాఖ (మౌలిక వసతుల కల్పన) కమిషనర్ కాటమనేని భాస్కర్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ కమిషనర్ ఎం జానకి, పౌరసరఫరాలశాఖ ఎండీ జి వీరపాండియన్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ జె. నివాస్, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## దాడికి ప్రమేయం ఉన్నవారు బాధ్యత వహించాలి: మోడీ



న్యూఢిల్లీ : సెంట్రల్ గాజాలోని అల్ అహ్లీ ఆసుపత్రిపై జరిపిన వైమానిక దాడిలో 500 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. ఈ దాడి ఐడిఎఫ్ (ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్) చేసిందని హమాస్ ఆరోపించింది. అయితే ఈ దాడి ఐడిఎఫ్ పాల్పడలేదని ఇజ్రాయెల్ అధ్యక్షుడు బెంజిమన్ నెతన్యాహు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఈ దాడిపై భారత ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని తెలిపారు. ఈ ఘటనలో మృతి చెందిన వారికి తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ మేరకు ఆయన ట్వీట్‌లో పేర్కొన్నారు. 'అల్ అహ్లీ ఆసుపత్రిలో జరిగిన ప్రాణ నష్టానికి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను. ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. ఈ దాడిలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తాను. ఈ ఘర్షణల్లో పౌరుల మరణాలు ఆందోళన కలిగిస్తుంది. ఈ దాడికి ప్రమేయం ఉన్నవారు బాధ్యత వహించాలి.' అని మోడీ తన ఎక్స్‌లో పోస్టు చేశారు. కాగా, ఈ ఘటనలో మృతి చెందిన వారికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తన సంతాపం తెలిపారు. అలాగే ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ కూడా ఆసుపత్రిపై దాడిని ఖండించారు. ఇజ్రాయెల్‌కు చెందిన ఐడిఎఫ్ కానీ, పాలస్తీనా హమాస్ కానీ ఎవరైనా సరే పౌరులపై జరిపి ఈ దాడిని సమర్థించలేమని మాక్రాన్ అన్నారు.

## హమాస్‌కు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ పోరుకు అమెరికా మద్దతు : జో బైడెన్



టెల్ అవీవ్: ఇజ్రాయెల్-హమాస్ మిలిటెంట్ల మధ్య భీకర యుద్ధం కొనసాగుతోన్న వేళ.. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇజ్రాయెల్ పర్యటన చేపట్టారు. ఇందులో భాగంగా టెల్‌అవీల్‌లో దిగిన బైడెన్‌కు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు , అధ్యక్షుడు ఇసాక్ ఎర్జోగ్‌లు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న మీడియాతో మాట్లాడిన బైడెన్.. హమాస్ మిలిటెంట్లు దుర్మార్గాలకు పాల్పడ్డారని అన్నారు. ఇటువంటి సమయంలో హమాస్‌కు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ చేస్తోన్న పోరుకు అమెరికా మద్దతుగా నిలుస్తుందనే విషయాన్ని చెప్పడానికి ఇక్కడ అడుగుపెట్టినట్లు స్పష్టం చేశారు. 'నేను ఇక్కడకు రావడానికి ఒకేఒక చిన్న కారణం. అమెరికా ఎవరివైపు ఉంటుందనే విషయాన్ని ఇజ్రాయెల్ ప్రజలతో పాటు యావత్ ప్రపంచానికి చెప్పడానికే ఇక్కడకు వచ్చా. హమాస్ మిలిటెంట్లు దుశ్చర్యలకు పాల్పడ్డారు. అవి ఐఎస్ఐఎస్ మాదిరిగానే ఉన్నాయి. పాలస్తీనియన్లందరికీ హమాస్ ప్రాతినిధ్యం వహించడం లేదనే విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. ఇది వారికి బాధలనే మిగిల్చింది' అని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పేర్కొన్నారు. హమాస్ మిలిటెంట్ల దాడిలో 1400లకు పైగా ఇజ్రాయెలీలు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో సంఘీభావంగా జో బైడెన్ అక్కడ పర్యటిస్తున్నారు. ఓవైపు హమాస్ దాడులు, మరోవైపు గాజాపై ప్రతిదాడులతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ అగ్రరాజ్య అధ్యక్షుడు ఈ అరుదైన పర్యటన చేయడం గమనార్హం.

## 'నిజం గెలవాలి' పేరుతో టిడిపి కార్యక్రమం



అమరావతి: రాష్ట్రంలో వరుస పార్టీ కార్యక్రమాలపై టీడీపీ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. నిజం గెలవాలి పేరుతో వచ్చే వారం నుంచి రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో నారా భువనేశ్వరి పర్యటించనున్నారు. చంద్రబాబు అరెస్టు కారణంగా ఆవేదనతో మృతి చెందిన కుటుంబాలను ఆమె పరామర్శించనున్నారు. వారానికి కనీసం రెండు మూడు చోట్ల భువనేశ్వరి పర్యటన ఉండేలా టీడీపీ నేతలు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. చంద్రబాబు అరెస్టుతో ఆగిన భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించాలని నిర్ణయించారు. భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు స్థానంలో నారా లోకేష్ జనంలోకి వెళ్లనున్నారు. పార్టీ కార్యక్రమాలపై నిర్వహణ, సమీక్షపై నాలుగైదు రోజుల్లో పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరగనుంది. బాబుతో నేను కార్యక్రమం నిర్వహిస్తూనే ప్రజల సమస్యలపై పోరాటాలు, పార్టీ కార్యక్రమాల స్పీడు పెంచాలని టీడీపీ నిర్ణయం తీసుకుంది.

## పది కిలోల బంగారంతో ముత్తూట్ ఫైనాన్స్ ఉద్యోగి జంప్



కంకిపాడు: ప్రముఖ బంగారు రుణాల సంస్థ ముత్తూట్ ఫైనాన్స్‌లో ఓ ఉద్యోగిణి చేతివాటం ప్రదర్శించింది. కృష్ణా జిల్లా కంకిపాడు శాఖలోని కస్టమర్లు దాచిన బంగారంతో ఉడాయిచింది మేనేజర్ పావని. దీంతో సంస్థ యాజమాన్యంతో పాటు కస్టమర్లు ఆందోళనకు గురవుతున్నారు. వివరాలలోకి వెళితే కంకిపాడులోని ముత్తూట్ ఫైనాన్స్ లో పావని మేనేజర్ గా పనిచేస్తోంది. ఆమె విధులకు హాజరుకాకపోవడం, ఫోన్ చేసినా స్పందించకపోవడంతో అనుమానం వచ్చిన ఉన్నతాధికారులు బంగారాన్ని పరిశీలించారు. అయితే కస్టమర్లు దాచిన 10కిలోల బంగారం కనిపించకపోవడంతో అధికారులు కంగుతిన్నారు. ముత్తూట్ ఫైనాన్స్ సంస్థ అధిరారుల ఫిర్యాదు మేరకు మేనేజర్ పావని కోసం పోలీసులు గాలిస్తున్నారు. ప్రత్యేక పోలీస్ బృందాలు సిసి కెమెరాల ఆధారంగా ఆమె ఎక్కడికి వెళ్లిందో గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు. ఆచూకీ కోస ఆమె బంధువులు, సన్నిహితులను ఆరా తీస్తున్నారు.

## దేశవ్యాప్తంగా 16 మంది హైకోర్టు జడ్జిల బదిలీ



ఢిల్లీ: దేశవ్యాప్తంగా 16 మంది హైకోర్టు జడ్జిలు బదిలీ అయ్యారు. గతంలో సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసిన పదహారు మంది హైకోర్టు న్యాయమూర్తుల బదిలీలను కేంద్ర ప్రభుత్వం బుధవారం నోటిఫై చేసింది. ఈ మేరకు భారత ప్రధాన న్యాయమూర్తి డీవీ చంద్రచూడ్‌తో సంప్రదింపులు జరిపిన తర్వాత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ ఉత్తర్వులను జారీ చేశారు.

బదిలీ అయిన న్యాయమూర్తుల వారి జాబితా

1. జస్టిస్ ఎస్పీ కేసర్‌వాణి( అలహాబాద్ హైకోర్టు నుంచి కలకత్తా హైకోర్టుకు బదిలీ)
2. జస్టిస్ రాజ్ మోహన్ సింగ్( పంజాబ్-హర్యాణా హైకోర్టు నుంచి మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ)
3. జస్టిన్ నరేందర్ జీ( కర్ణాటక హైకోర్టు నుంచి ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు బదిలీ)
4. జస్టిస్ సుధీర్ సింగ్(పాట్నా హైకోర్టు నుంచి పంజాబ్, హర్యానా కోర్టుకు బదిలీ)
5. జస్టిస్ ఎంవీ మురళిధరన్( మణిపూర్ హైకోర్టు నుంచి కలకత్తా హైకోర్టుకు బదిలీ)
6. జస్టిస్ మధురేష్ ప్రసాద్ (పాట్నా హైకోర్టు నుంచి కలకత్తా హైకోర్టుకు బదిలీ)
7. జస్టిస్ అరవింద్ సింగ్ సాంగ్వాన్ (పంజాబ్, హర్యానా హైకోర్టు నుంచి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ)
8. జస్టిస్ అవనీష్ జింగాన్ (పంజాబ్, హర్యానా హైకోర్టు నుంచి రాజస్థాన్ హైకోర్టుకు బదిలీ)
9. జస్టిస్ అరుణ్ మోంగా (పంజాబ్, హర్యానా హైకోర్టు నుంచి రాజస్థాన్ హైకోర్టుకు బదిలీ)
10. జస్టిస్ రాజేంద్ర కుమార్ (అలహాబాద్ హైకోర్టు నుంచి మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ)
11. జస్టిస్ నాని టాగియా (గువాహతి హైకోర్టు నుంచి పాట్నా హైకోర్టుకు బదిలీ)
12. జస్టిస్ సి మానవేంద్రనాథ్ రారు (ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నుంచి హైకోర్టు గుజరాత్ హైకోర్టుకు బదిలీ)
13. జస్టిస్ మున్నూరి లక్ష్మణ్ (తెలంగాణ హైకోర్టు నుంచి రాజస్థాన్ హైకోర్టుకు బదిలీ
14. జస్టిస్ జి అనుపమ చక్రవర్తి (తెలంగాణ హైకోర్టు నుంచి పాట్నా హైకోర్టుకు బదిలీ)
15. జస్టిస్ లపితా బెనర్జీ (అదనపు న్యాయమూర్తి) (కలకత్తా హైకోర్టు నుంచి పంజాబ్, హర్యానా హైకోర్టుకు బదిలీ)
16. జస్టిస్ దుప్పల వెంకట రమణ (అదనపు న్యాయమూర్తి) (ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నుంచి మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ)

## బొగ్గు ధరలు పెంచి రూ.32,000 కోట్లు కొల్లగొట్టిన అదానీ : రాహుల్



న్యూఢిల్లీ : బొగ్గు దిగుమతుల పేరుతో అదానీ గ్రూప్ ఇంధన ధరలను పెంచి రూ. 32,000 కోట్ల ప్రజా ధనాన్ని కొల్లగొట్టిందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ బుధవారం ఆరోపించారు. పారిశ్రామికవేత్త గౌతం అదానీ ఇండోనేషియా నుంచి బొగ్గు కొనుగోలు చేస్తారని, అది భారత్ చేరేసరికి ధరలు రెట్టింపు అవుతాయని అన్నారు. భారత్‌లో పేదల జేబు నుంచి అదానీ రూ. 32,000 కోట్లు కొల్లగొట్టారని రాహుల్ ఆరోపించారు. కర్నాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్‌పై సబ్సిడీ అందిస్తున్నామని, మధ్యప్రదేశ్‌లోనూ అధికారంలోకి వస్తే ఇలాగే చేస్తామని హామీ ఇచ్చారు. అదానీ మోసగించడంతోనే వినియోగదారుల విద్యుత్ బిల్లులు పెరిగాయని అర్థం చేసుకోవాలన్నారు. బొగ్గు ధరలపై అదానీ మాయాజాలం అంటూ బ్రిటిష్ న్యూస్ పేపర్ ఫైనాన్షియల్ టైమ్స్‌లో కథనం వచ్చినా భారత్‌లో దీనిపై ఎలాంటి చర్చ జరగలేదని అన్నారు. అత్యంత పేదల నుంచి అదానీ సొమ్ము చేసుకున్నారని, ఈ స్టోరీ ఏ ప్రభుత్వాన్నైనా కుప్పకూల్చుతుందని చెప్పారు. ఇది నేరుగా దోపిడీ చేయడమేనని మండిపడ్డారు. అదానీని ప్రధాని నరేంద్ర మోదీ పదేపదే కాపాడుతున్నారని, ఈ వ్యవహారంపై ప్రధాని మోదీ ఎందుకు నోరు మెదపడం లేదో తనకు అర్థం కావడం లేదని అన్నారు.

## దసరా సెలవు తేదీలలో మార్పు చేసిన ఎపి ప్రభుత్వం ..




అమరావతి: ఏపీ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. దసరా సెలవుల్లో స్వల్ప మార్పులు చేస్తూ జీవో విడుదల చేసింది. ఈ నెల 23వ తేదీని సాధారణ సెలవుగా, 24వ తేదీని ఆప్షనల్ హాలిడేగా ఇంతకు ముందు ప్రభుత్వం ప్రకటించింది. తాజాగా 24వ తేదీని ఆప్షనల్ హాలిడే బదులు సాధారణ సెలవుగా మార్చింది. దీంతో 23, 24 రెండు తేదీలు సాధారణ సెలవుగా మారాయి. ఈ నేపథ్యంలో ఏపీలో విద్యాసంస్థలు తిరిగి 25వ తేదీన తెరుచుకోనున్నాయి.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డిఏ పెంపు

న్యూఢిల్లీ :త్వరలో ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల వేళ.. కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. దసరా, దీపావళి పండుగల వేళ కేంద్ర ఉద్యోగులకు బంపర్ ఆఫర్ ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. అలాగే రైతులకు మోదీ ప్రభుత్వం పెద్ద ఉపశమనం కల్పించింది. ఉద్యోగులకు కరువు భత్యాన్ని 4 శాతం పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. జూలై 1, 2023 నుండి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డియర్‌నెస్ అలవెన్స్, పెన్షనర్ల డియర్‌నెస్ రిలీఫ్‌ను 4 శాతం పెంచాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. త్వరలో ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల వేళ.. కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. దసరా, దీపావళి పండుగల వేళ కేంద్ర ఉద్యోగులకు బంపర్ ఆఫర్ ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. అలాగే రైతులకు మోదీ ప్రభుత్వం పెద్ద ఉపశమనం కల్పించింది. ఉద్యోగులకు కరువు భత్యాన్ని 4 శాతం పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. జూలై 1, 2023 నుండి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డియర్‌నెస్ అలవెన్స్, పెన్షనర్ల డియర్‌నెస్ రిలీఫ్‌ను 4 శాతం పెంచాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. దీంతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ 42 శాతం నుంచి 46 శాతానికి పెరిగింది. దీంతో పాటు రైల్వే ఉద్యోగులకు బోనస్ ఇచ్చేందుకు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రైల్వేలోని నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు 78 రోజుల జీతానికి సమానమైన బోనస్ ఇవ్వనున్నట్లు కేబినెట్ సమావేశం అనంతరం కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. ఆరు రబీ పంటలపై మద్దతు ధరలను పెంచాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. నూనె గింజలు, ఆవాలు క్వింటాలుకు రూ.200 పెంచారు. ముతక ధాన్యాల ఉత్పత్తిని పెంచేందుకు అన్నదాతలను పోత్సాహించేలా నిర్ణయం తీసుకున్నారు.

## బలిజ ఐక్యత కోసం కృషి చేస్తా..: కొంకుల రాంబాబు టిడిపి సీనియర్ లీడర్.



బద్వేల్ నియోజకవర్గం.: బలిజ ఐక్యత కోసం బలిజ సంఘం లో పేదవారి ఉన్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తానని బద్వేల్ టిడిపి సీనియర్ లీడర్ కొంకుల రాంబాబు అన్నారు. శ్రీకృష్ణదేవరాయలు వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని బలిజ సేవా సంఘం పిలుపుమేరకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లూరు రోడ్డులోని స్థానిక శ్రీకృష్ణదేవరాయలు విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలిజలలో ఐక్యతను పెంపొందించి ఆటో తెలుగుదేశం పార్టీలో పనిచేస్తూ పార్టీ ద్వారా కూడా వారి ఉన్నత కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. తనవంతుగా బలిజ సంఘ అభివృద్ధికి నూరు శాతం సహాయ సహకారాలు అందిస్తానని వారన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణ బలిజ సేవా సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొని ఆయనకు నివాళులర్పించారు.

## రోగ నిర్ధారణతో .. ఆకస్మిక మరణాల నివారణ



రాజుపాలెం ప్రజాపాలన :వయసుతో సంబంధం లేకుండా ఇటీవల గుండెపోటు, మెదడు జబ్బులతో ఆకస్మికంగా చాలామంది మృతి చెందుతున్నారని .. జగనన్న వైద్య ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముందస్తు రోగ నిర్ధారణ శిబిరాలు ఇలాంటి ఆకస్మిక మరణాలను నివారిస్థాయిని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు . బుధవారం రాజుపాలెం మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామం, సత్తనపల్లి మండల పరిధిలో భృగుబండ, పట్టణంలో 8 సచివాలయాల్లో వేరువేరు సమయాల్లో జరిగిన వైద్య శిబిరాల్లో ఆయన ముఖ్య అతిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోగ నిర్ధారణ చేసి ప్రత్యేక వైద్యులు పరిశీలించి ఉచితంగా మందులిస్తున్న కార్పోరేట్ స్థాయి జగనన్న వైద్య ఆరోగ్య సురక్ష శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. శిబిరం నిర్వహణను, అంగన్వాడీ లు ఏర్పాటు చేసిన పోషకాహారాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్రమైన వైద్య పరీక్షల నిర్వహణ ద్వారా గతంలో లేని జబ్బులు కూడా ఇప్పుడు తెలుసుకునే అవకాశం ఉందన్నారు. బిపి, షుగర్ లాంటి దీర్ఘకాలిక,, వంశపారంపర్య వ్యాధులను సైతం తెలుసుకొని క్రమబద్ధమైన జీవన విధానం మందులతో వాటిని అదుపులో ఉంచుకోవచ్చని సూచించారు. ప్రజలు ఈ వైద్య శిబిరాలలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దేశ చరిత్రలో ప్రభుత్వమే నేరుగా భారీగా ప్రజల సమగ్ర ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని చేస్తున్న ఈ కార్యక్రమం యువ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంస్కరణ లకు నిదర్శనమన్నారు. ఆయా కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు ,జడ్పీటీసీలు, జేసిఎస్ ఇన్చార్జులు, సర్పంచులు ,ఇతర ప్రజాప్రతినిధులు, క్రియాశీలక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

.

## ఆరిమాని గంగమ్మ తల్లికి ఘనంగా అభిషేకాలు



ప్రజా పాలన,( ఎస్ఆర్ పురం- ప్రతినిధి):గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం ఎస్ ఆర్ పురం మండలం తయ్యూరు పాయకట్టు ఇలవేల్పు అయిన శ్రీ ఆరిమాని గంగమ్మ తల్లి దసరా ఉత్సవాలు నాలుగవ రోజు సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వెంకటచలపతి ఆచార్యులు అమ్మవారి ఆలయంలో లక్ష్మీ గణపతి హెూమం ,చండీయాగం కుంకుమార్చన నిర్వహించారు. మధ్యాహ్నం గుడి ఆవరణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ రాజరాజేశ్వరి అలంకారంలో గ్రామ పురవీధుల్లో అమ్మవారిని ఊరేగించారు. ఉభయ దారులుగా తయ్యూరు పంచాయతీ గ్రామ ప్రజలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సరిత జనార్ధన్, తయ్యూరు సర్పంచ్ వరదమ్మ, ఆలయ చైర్మన్ లింగారెడ్డి, ఆలయ నిర్వహకులు రమణ ప్రసాద్ రెడ్డి, కమిటీ సభ్యులు మనోరమ, జ్యోతి ,మునికృష్ణ, చిన్నబ్బ, మంగమ్మ, మంజుల, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి నుంచి మన పల్లెకు"మన ఏలూరి"



పర్చూరు, అక్టోబర్ 18, ప్రజాపాలన : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు శాసన సభ్యులు మన పల్లెకు మన "ఏలూరి" కార్యక్రమంలో భాగంగా, పర్చూరు ప్రగతి ప్రతిజ్ఞ ప్రజారక్షణ యాత్రకు శ్రీకారం చుట్ట నున్నారు. ఈనెల 23న సోమవారం మార్టూరు మండల పరిధిలోని, రాజుగారి పాలెం నుంచి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఈ పాదయా త్రకు శ్రీకారం చుట్టనున్నారు. పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా 95 గ్రామపంచాయతీలలో ఎమ్మెల్యే ఏలూరి పర్యటించనున్నారు. గత నాలు గున్నర ఏళ్లుగా వైసీపీ ప్రభుత్వ అసమర్ధ, అరాచక విధ్వంసపాలనపై ప్రజలను చైతన్యం చేయనున్నారు. గ్రామాలలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, ప్రజలకు వివరిస్తూ, గ్రామాలలో సమస్యలు తెలుసుకుంటూ,రాబోయే రోజుల్లో ఆ సమస్యల పరిష్కారానికి ప్రజలకు హామీ ఇవ్వనున్నారు. వైసిపి ప్రభుత్వం నాలుగున్నర ఏళ్ల పాలనలో విధ్వంసం తప్ప, అభివృద్ధికి నోచుకోలేదు. తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో, అమలు చేసిన అనేక అభివృద్ధి సంక్షేమపథకాలను వైసిపి ప్రభుత్వం నిలిపివేసింది. పర్చూరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసే గుంటూరు ఛానల్ పొడిగింపు పనులను రద్దు చేసింది. పేదల ఆరోగ్యానికి ధీమాగా ఉన్న సీఎం రిలీఫ్ ఫండ్ ను సైతం రద్దుచేసి, పేదల ఆర్థిక ఇబ్బందులు గురిచేస్తూ ప్రాణాలను బలిగొంది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్క అభివృద్ధి పనికి నోచుకోలేదు. సహజ వనరులను కొల్లగొడుతూ, ఇసుక మైనింగ్ దోపిడికి పాల్పడుతున్న తీరును ఎండగట్టనున్నారం. నియోజకవర్గంలో తెలుగుదేశం ప్రభు త్వ హయాంలో, చేపట్టిన నిర్మాణాలు సైతం, ప్రారంభానికి నోచుకోకపోవడంతో నిరుపయో గంగా మారాయి. నాగార్జునసాగర్ కుడి కాలువ ఆయకట్టులో, సాగు ప్రశ్నార్ధకమయ్యే పరిస్థితి నెలకొంది. అలాగే కొమ్మమూరు కాలువ పరిధిలోని, కృష్ణ వెస్టన్ డెల్టాలో పంట పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. గ్రామాలలో త్రాగునీటి కొరత ఏర్పడింది. కేవలం ప్రభుత్వ అసమర్ధ నిర్ణయాలవల్ల ఈ పరిస్థితులు తలెత్తాయి. దీనికి తోడు ప్రత్యర్థి పార్టీ లపై వైసీపీ అనుసరిస్తున్న రాజకీయ కక్ష సాధింపు, ఆర్థిక మూలాలను దెబ్బతీసిన వైసిపి పాలన తీరును ప్రజలకు వివరించను న్నారు. దళితులపై వైసీపీ ప్రభుత్వం దమనకాండ, బీసీ వర్గాలపై రాజకీయ కక్ష, పంటల బీమా, యంత్ర పరికరాలు సాగునీరు, తదితర అం శాలపై వైసీపీ పాలనలో జరుగుతున్న అన్యాయాన్ని, ప్రజలకు కళ్ళకు కట్టినట్లు వివరిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మేనిఫెస్టోను, ప్రజలకు ఈ యాత్రలో వివరిస్తారు. తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పై, అక్రమ కేసులు బనాయించి, రాజకీయంగా ఎదుర్కోలేక, వైసీపీ అనుసరిస్తున్న కుట్రలను ప్రజలకు తెలియజేస్తామన్నారు.

-- రాజుగారి పాలెం నుంచి యాత్రకు శ్రీకారం.

ఎమ్మెల్యే ఏలూరి సారధ్యంలో, పర్చూరు నియోజకవర్గంలో చేపట్టనున్న, పర్చూరు ప్రగతి ప్రతిజ్ఞ ప్రజారక్షణ యాత్రకు, నియోజకవర్గ వ్యాప్తం గా తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేయనున్నారు. నియోజకవర్గంలోని తొలి విడతగా ఆరు మండలాల్లోని ఆరు గ్రామాల్లో పర్య టించనున్నారు. విజయదశమి పండుగ రోజు మార్టూరు మండల పరిధి లోని, రాజుగారి పాలెం గ్రామం నుంచి శ్రీకారం చుట్టనున్న ఈ యాత్రకు, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. పండుగ రోజు తమ గ్రామానికి వస్తున్న తమ ఆత్మీయ ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికేందుకు ఊరు వాడ కదలిరానున్నారు. గ్రామం మొత్తం సుందరంగా తోరణాలతో అలంకరించనున్నారు. తొలుత గ్రామ శివారులో ఎమ్మెల్యే ఏలూరికి ఘన స్వాగతం పలకనున్నారు. గ్రామంలోని రామాలయం, శివాలయంలో ప్రత్యేక పూజల అనంతరం, ప్రగతి ప్రతిజ్ఞ ప్రజారక్షణ యాత్రను ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా మన పల్లెకు మన ఏలూరి లోగోను ఆవిష్కరిస్తారు. అనంతరం తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు పూలమాల వేసి నివాళు లర్పిస్తారు. అనంతరం బవిాంంగన బ లో పాల్గొంటారు. అక్కడ నుంచి అన్నదాతల శ్రేయస్సు కోసం, తెలుగుదేశం ప్రభుత్వ హయాం లో నిర్మించిన చెక్ డాంలను పరిశీలిస్తారు. అక్కడ నుంచి పాదయాత్రగా మెయిన్ రోడ్డు మీదుగా, జంగాల కాలనీ, ఎస్టీ కాలనీ, ఎస్సీ కాలనీ లలో పర్యటిస్తారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటారు.

## విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనను ప్రారంభించిన పల్నాడు జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ లో తోటి శివశంకర్.

**నరసరావుపేట పట్టణ ప్రజలకు శుభవార్త. 10% రాయితీతో విశాలాంధ్ర ఎగ్జిబిషన్ లో అన్ని పుస్తకాలు దొరుకును.**



పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి.) పల్నాడు జిల్లా నరసరావుపేట కేంద్రంలో అరండల్ పేట మోర్ సెంటర్ లో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మరియు అరసం రాష్ట్ర నాయకులు కొమ్మాలపాటి శరత్చంద్ర జ్యోతి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాట్లాడుతూ పుస్తక ప్రియులకు సాహితీ అభిమానులకు విశాలాంధ్ర బుక్స్ వారు 10 శాతం రాయితీతో ఈ పుస్తక ప్రదర్శనలో కథలు నవలలు పాటలు బాల సాహిత్యం జీవిత చరిత్రలు కవితలు విజ్ఞాన శాస్త్రం ఆరోగ్యం వైద్యం పాపులర్ సైన్సు మనోవికాసం సెల్ఫ్ ఇంప్రూవ్మెంట్ భాషా సాహిత్యం విమర్శ సిద్ధాంత గ్రంథాలు చరిత్ర తత్వశాస్త్రం నిఘంటువులు స్పీకింగ్ కోర్సులు జనరల్ నాలెడ్జి విజ్ఞాన సర్వసాలు సినిమా సాహిత్యం ఆర్థిక రాజకీయ సామాజిక శాస్త్రాలు సంబంధించిన అనేక మంచి ప్రముఖ రచయితలు శ్రీశ్రీ గుర్రం జాషువా ఆరుద్ర కృష్ణశాస్త్రి బాపు రమణ వంటి ఎందరో రచయితలు రచించిన అనేక రకాల పుస్తకాలు ఈ ప్రదర్శన లభిస్తాయని బాల సాహిత్యం నుండి భారతం వరకు ఫిక్షన్ నుండి ఫిలాసఫీ వరకు అన్ని వర్గాల వారికి కావలసిన పుస్తకాలు లభిస్తాయి కావున పట్టణ ప్రముఖులు మేధావులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు డాక్టర్స్ లాయర్స్ అందరూ కూడా వ్యాపారవేత్తలు ఈ పుస్తక ప్రదర్శనను సందర్శించి పుస్తక పఠనం కావాల్సిన మంచి పుస్తకాలను పిల్లలకు పరిచయం చేయవలసిన బాధ్యత తల్లిదండ్రులు మరియు మనందరి పైన ఉందని వారన్నారు..ఈ పుస్తక ప్రారంభోత్సవం నికి విశాలాంధ్ర మాజీ జనరల్ మేనేజర్ వై చెంచయ్య విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ ఎం మల్లికార్జునరావు ప్రముఖ లాయర్ సిజే ప్రతాప్ ప్రముఖ వైద్యురాలు సిహెచ్ గౌతం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు పట్టణ పట్టణ ప్రముఖులు పొన్నపాటి ఈశ్వర్ రెడ్డి జనసేన పట్టణ అధ్యక్షులు జీవిఎస్ ప్రసాద్, టిడిపి మండల అధ్యక్షులు బి విశ్వేశ్వరరావు, వై నాగేశ్వర్ రెడ్డి విశ్రాంతి డిఎస్పి, ఎర్రం శెట్టి నాగేశ్వరావు విశ్రాంతి ఉపాధ్యాయులు, నెల్లూరు రామారావు బ్యాంకు ఉద్యోగాల నాయకులు కోయా రామారావు చావా వెంకటేశ్వరరావు కొండలు మాస్టర్ మురళీ మాస్టర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కాకాని సుధాకర.... ముస్తఫ్ మాస్టర్ ...కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ఎం భాష ఏఐటీయూసీ నాయకులు జే హెల్డా ఉప్పలపాటి రంగయ్య వైదన వెంకట్ ఎస్కే చిన్న జాను సైదా బ్రహ్మయ్య నాగేశ్వరావు సిహెచ్ జక్రం ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి ఎన్ ఆనంద్%జ% ప్రకాష్............ విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన బుక్ స్టాల్ స్టాప్ ఆర్ పీటర్ శ్రీకాంత్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరం: ఎమ్మెల్యే పర్వత



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి. ప్రత్తిపాడు,రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించడం కోసమే ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ తెలిపారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం రాచపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఒమ్మంగి విలేజ్ హెల్త్ క్లినిక్1లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణ చంద్ర ప్రసాద్ చేతులమీదుగా ప్రారంభించారు. సుమారు 458 మంది పేషెంట్స్ ని వివిధ వైద్య విభాగాల డాక్టర్స్ పరీక్షించి అవసరమైన రక్త పరీక్షలు చేయడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్ ఎమ్మెల్యే పర్వత పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రసూతి వైద్య నిపుణులు-డా. జ్యోతిర్మయి,

ఎముకల వైద్యనిపుణులు-డా. సత్య సాగర్,పీహెచ్సీ డాక్టర్స్ ఆర్. ఆర్. పవన్ కుమార్,శివ కుమార్ పాల్గొని వైద్యసేవలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్,వైస్ ఎంపీపీ బంక్ శ్రీను,మండల కన్వీనర్ పంచాది వీరబాబు,జెసిఎస్ ఇంచార్జి రామిశెట్టి చినబాబు,వైస్సార్సీపీ నాయకులు రామిశెట్టి నాని,మామిడి నరసింహమూర్తి,సేరు కృష్ణ,కొప్పన గంగారావు,పినిశెట్టి ప్రకాష్,ఎస్సై పవన్ కుమార్, వైద్య సిబ్బంది,సచివాలయం సిబ్బంది,ఆశా వర్కర్లు,గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## నూజివీడులో దసరా వేడుకలకు సర్వం సిద్ధం



నూజివీడు, అక్టోబర్ 18, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణంలో దసరా వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సకల సన్నాహాలు చేసినట్లు దసరా ఉత్సవ కమిటీ కార్యదర్శి పగడాల సత్యనారాయణ, స్పోర్టింగ్ క్లబ్ ప్రెసిడెంట్ రామిశెట్టి మురళీకృష్ణ కుమార్ అన్నారు. నూజివీడు పట్టణంలోని విక్టోరియా మందిరంలో బుధవారం వారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో దసరా వేడుకల నిర్వహణలో రెండవ మైసూరు గా పేరుగాంచిన నూజివీడులో దసరా ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు. పురాతన సాంప్రదాయంలో భాగంగా బుట్ట బొమ్మల ప్రదర్శన దసరా వేడుకలలో ఆకర్షణగా నిలవనున్నట్లు తెలిపారు. కబడ్డీ పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులందరూ సహకరించి వేడుకలు ఆనందోత్సాహాలతో జరుపుకునేలా ముందడుగు వేయాలని సూచించారు. పిడి టి వెంకటేశ్వరరావు, కోటగిరి సతీష్ పాల్గొన్నారు.

దసరా వేడుకలకు ముస్తాబవుతున్న నూజివీడు:

ఎంతో ప్రతిష్టాత్మకంగా నూజివీడు పట్టణంలో నిర్వహించే దసరా వేడుకలకు సర్వం సిద్ధం అవుతోంది. విక్టోరియాపురం మందిరంలో బుట్ట బొమ్మలను తయారుచేసి రంగును తీర్చిదిద్ది సంసిద్ధం చేస్తున్నారు. డాక్టర్ ఎం ఆర్ అప్పారావు ఎస్టేట్ సమీపంలో ఐరావత వాహనాన్ని ప్రత్యేక హంగులతో తీర్చిదిద్దుతున్నారు. పట్టణ పరిధిలోని దేవాలయాలన్నీ రంగులు విద్యుత్ అలంకరణలతో ముస్తాబయ్యాయి. పట్టణం దసరా వేడుకలకు కొత్త శోభతో ఆధ్యాత్మికత ఉట్టిపడుతోంది.

## దసరా ఏర్పాట్లపై అధికారులతో సబ్ కలెక్టర్ సమీక్ష



నూజివీడు, అక్టోబర్ 18, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణంలో శ్రీదేవి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దసరా వేడుకల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్ర బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన రహదారుల వెంబడి ట్రాఫిక్కును మళ్లించి, ఇబ్బందులు తొలగించాలన్నారు. ప్రత్యేక అంగళ్ళ ఏర్పాట్లు పై అధికారుల పర్యవేక్షణ కొనసాగాలన్నారు. అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ సమస్యల పట్ల పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దసరా వేడుకలకు హాజరయ్యే భక్తులకు ఏ విధమైన ఆటంకాలు ఎదురు కాకుండా చూడవలసిన బాధ్యత అధికారులదేనని తెలిపారు. అన్ని శాఖలకు చెందిన అధికారుల సమన్వయంతో దసరా పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకునేందుకు కృషి చేయాలన్నారు. ట్రాఫిక్ దారి మళ్లింపులో గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు నిర్వహించి, ఇబ్బందులు తొలగించాలన్నారు. ముందుగా ట్రైల్ రన్ నిర్వహించి పర్యవేక్షణ తో ప్రణాళికాబద్ధంగా ముందడుగు వేయాలని వివరించారు.

## అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ సమావేశం నిర్వహించిన కలెక్టర్



కంకిపాడు, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 19వ తేదీ గురువారం సాయంత్రం కంకిపాడులో అయానా హోటల్ %఑% ఫంక్షన్ హాల్ నందు వివాహ ఫంక్షన్ కు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం వెన్యూ వద్ద ఏ ఎస్ ఎల్ (అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్) సమావేశం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు సంబంధిత అధికారులతో నిర్వహించారు. ముఖ్యమంత్రి కంకిపాడులో ఫంక్షన్ హాల్ కు చేరుకునే రోడ్డు మార్గం కలెక్టర్ ముందుగా పరిశీలించి రోడ్డు మరమ్మతులు ప్యాచ్ వర్క్ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆర్ అండ్ బి, ఎన్ హెచ్ అధికారులను ఆదేశించారు. ఫంక్షన్ హాల్ ఆవరణ లోనికి ప్రవేశించేందుకు ముఖ్యమంత్రికి వేరే మార్గం ఏర్పాటు చేయగా, ఫంక్షన్ హాల్ లోనికి ముఖ్యమంత్రి ప్రవేశించేందుకు ప్రత్యేక మార్గం కలెక్టర్ అధికారులతో కలసి పరిశీలించారు. ఫంక్షన్ హాల్ లో వేదిక కలెక్టర్ పరిశీలించారు. అత్యవసర పరిస్థితులను అధిగమించేందుకు వైద్యులను అంబులెన్స్ తో సిద్ధంగా ఉంచాలని డిఎంహెచ్వో కు సూచించారు. సీఎం వచ్చే మార్గం లో అవసరమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని పవర్ బ్యాక్అప్ ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. రహదారులు పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ మెరుగుపరచాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. వివాహానికి హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బంది కలిగించకూడదని అన్నారు అవసరమైన బ్యారికేడింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఏర్పాట్లు పరిశీలనలో గుడివాడ శాసనసభ్యులు మాజీ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు నాని పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో విజయ్ కుమార్, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి గీతాబాయి, ముఖ్యమంత్రి సెక్యూరిటీ అధికారులు, జాతీయ రహదారుల సంస్థ పిడి నారాయణరెడ్డి, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీనివాసరావు, డివిజనల్ పంచాయతీ అధికారి, అగ్నిమాపక ,ఫుడ్ సేఫ్టీ, రవాణా శాఖ విద్యుత్ శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, తాసిల్దారు ప్రసాద్, ఎంపీడీవో అనూష తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి చేనేత క్రయ, విక్రయదారులకు వేదికగా చేనేత భవన్: ఎమ్మెల్యే ఆర్కే



మంగళగిరి, ప్రజాపాలన ప్రతినిధి : చివరి దశకు చేరుకున్న నిర్మాణ పనులు ఎమ్మెల్సీ ఎమ్మెల్యే మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే , పరిశీలించిన సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ ప్రసిద్ధిగాంచిన మంగళగిరి చేనేత ఉత్పత్తులు మరియు విక్రయదారులకు చేనేత భవన్ ఒక వేదికగా మారబోతుందని అన్నారు. గతంలో అనేక షాపులు కలిగిన తెనాలి రోడ్డులో అధిక ట్రాఫిక్ వలన విక్రయదారులు మరియు కొనుగోలుదారులు ఇబ్బందులు పడేవారని.. ఇక వారికి ఆ ఇబ్బంది ఈ చేనేత భవన్ ద్వారా తీరనుందని తెలిపారు. నగర నడిబొడ్డున పాత బస్టాండ్ స్థలంలో 40 షాపులు తో కూడిన ఐదంతస్తుల ఈ భవనాన్ని నగరపాలక సంస్థ కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించడం జరుగుతుందని అన్నారు. నగరంలోని పద్మశాలి ప్రముఖుల సూచనలు సలహాలతో దాదాపు 95 శాతం నిర్మాణం పూర్తి అయినదని, మిగిలిన పనులు కూడా త్వరితగతిన పూర్తి చేసి అతి త్వరలోనే ఈ భవనాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. చేనేత సూర్యుడు ప్రగడ కోటయ్య గారు చేనేత బాంధవుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గార్ల పేరు మీద ఈ భవన ప్రారంభోత్సవం అతి త్వరలోనే ఉంటుందంటూ పేర్కొన్నారు.

## ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటర్ నమోదు అవగాహన సదస్సు




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 18: విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం స్థానిక ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ ఆధ్వర్యంలో ఓటరు నమోదు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ మంజుల గారు ఓటు యొక్క ఆవశ్యకతను మరియు ఓటరు నమోదు ప్రక్రియ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఎకనామిక్స్ డాక్టర్ ఎం రమణ గారు ,హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ పొలిటికల్ సైన్స్ శ్రీమతి పార్వతి గారు మరియు ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దాత సజ్జా రుద్రమూర్తి సేవా తత్పరత ప్రశంసనీయం



చీరాల, అక్టోబర్ 18, ప్రజాపాలన : సామాజిక సేవా దృక్పథం కలిగిన సజ్జా రుద్రమూర్తి సేవా తత్పరత ప్రశంసనీయమని, పంచాయితీ భవన నిర్మాణానికి విరాళం అందజేయడం, ఆయన దాతృత్వానికి, ఉదారత కు నిదర్శనమని, వైయస్సార్సీపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్, దాత రుద్రమూర్తి ని అభినందించారు. చీరాల మండలం సాల్మన్ సెంటర్ సచివాలయం పరిధిలో, జరిగిన జగనన్న ఆరో గ్య సురక్ష కార్యక్రమంలో, సాల్మన్సెంటర్ పంచాయితీ భవన పై అంతస్తు నిర్మాణానికి, దాత సజ్జా.రుద్రమూర్తి రు.4 లక్షల విరాళం చెక్కును, వైసిపి ఇంచార్జి కరణం వెంకటేష్ చేతుల మీదుగా, పంచాయితీ వారికి అంద జేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పర్యవేక్షించి, వై ద్య శిబిరంలో ఏర్పాట్లను పరిశీలించి, జగనన్న ఆరోగ్య సురక్ష బ్రోచర్లను వైసిపి ఇన్చార్జి వెంకటేష్ పంపిణీ చేశారు. ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష సేవలను, సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జ్ వెంకటేష్ కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నేతాజీ, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వైసిపి చీరాల మండలం అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కావూరి రమణారెడ్డి, చీరాల మండలం జేసీఎస్ ఇంచార్జి బుర్ల సాంబశివరావు, మాజీ వైస్ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బండారు శివపార్వతి, శీలం వెంకటేశ్వరమ్మ, మాజీ సర్పంచ్ మండా సత్యం, గుంటూరు వెంకట సుబ్బారావు, గుర్రం బుజ్జి, మద్దులూరు వెంకట్రావు, షేక్ సత్తార్, షేక్ ఖాదర్, డాక్టర్ అభి, చిక్కాల ప్రకాష్, గాంధీ, దేగల నాగేశ్వరరావు,చప్పిడి రామచంద్రరావు, బక్కా చిన అద్దంకి రెడ్డి, బక్కా శివప్రసాద్ రెడ్డి, ముచ్చు దేవేంద్ర, పర్వతనేని శ్రీను, బుర్ల మురళి, కావూరి బాలకోటి రెడ్డి, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చీరాల అభివృద్ధి ఎమ్మెల్యే బలరామ్, వైసిపి ఇన్చార్జి వెంకటేష్ లతోనే సాధ్యం: వైసిపి యువనేత బక్కా.శివప్రసాదరెడ్డి




చీరాల, అక్టోబర్ 18, ప్రజాపాలన : చీరాల నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే కరణంబలరామ్, వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ లతోనే సాధ్యమని, వైసిపి యువ నేత బక్కా.శివప్రసాద రెడ్డి అన్నారు. చీరాల మండలం కొత్తపాలెం పంచాయితీలో, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సిపి చీరాల ఇంచార్జి కరణం వెంకటేష్ బాబు ల ఆదేశాల మేరకు, పంచాయితీపరిధిలో పలు సీసీ రోడ్ల శంకు స్థాపన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా వైసిపి మండల అధ్యక్షులు ఆసాది అంకాళరెడ్డి, యువ నేత బక్కా శివప్రసాదరెడ్డి లు మాట్లా డుతూ, గతంలో కనీ వినీ ఎరుగని రీతిలో, గ్రామాల్లో సైతం అభివృద్ధి పనులు, సిసి రోడ్ల నిర్మాణాలు చురుగ్గా సాగటం, కేవలం ఎమ్మెల్యే, వైసీపీ ఇన్చార్జిల కృషికి నిదర్శనమని ప్రశంసించారు. ఆయాకార్యక్రమాలలో వైఎస్సార్ సిపి చీరాల మండల అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి, బక్కా శివప్రసాదరెడ్డి లతో పాటు, బక్కా చిన అద్దంకిరెడ్డి, బక్కా బాబురెడ్డి, దుడ్ల లోకనాథరెడ్డి, బక్కా నరసింహారెడ్డి ,పలపట్ల కొండలు రెడ్డి, మచ్చు దేవేంద్ర, జడ చంద్రమోహన్, గొల్లమూరి మహేశ్వర రెడ్డి, బక్కా శివనాగేశ్వరరెడ్డి, దేవి అద్దంకి రెడ్డి తదితరులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులలో నిర్లక్ష్యం వహిస్తే సహించే ప్రసక్తే లేదు

### చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి



చీరాల, అక్టోబర్ 18, ప్రజాపాలన : అభివృద్ధి పనులలో నిర్లక్ష్యం వహిస్తే, సహించే ప్రసక్తే లేదని, చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణ మూర్తి అధికారులను సున్నితంగా హెచ్చరించారు. చీరాల మున్సిపల్ పరిధిలోని, మసీద్ సెంటర్లో జరుగుతున్న సిమెంట్ కల్వర్టు పను లను, 31వ వార్డులో జరుగుతున్న పార్క్ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బలరామ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామ్ మాట్లాడు తూ, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైసిపి రాష్ట్రకార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి, సల్లూరి అనిల్, మునిసిపల్ డి.ఇ. ఐసయ్య, ఏ.ఇ.కట్టా రవి, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ యే లక్ష్యం



వేటపాలెం, అక్టోబర్ 18, ప్రజాపాలన : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్యే లక్ష్యంగా, ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించిన, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, వైయస్సార్సీపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు పిలుపునిచ్చారు. వేటపాలెం మండలం, దేశాయిపేట-2 సచివాలయ పరిధిలో, జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో, వైఎస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జి కరణం వెంకటేష్ పాల్గొని, వైద్య శిబిర నిర్వహణను పర్యవేక్షించి, జగనన్న ఆరోగ్య సురక్ష బుక్ లెట్ లను, సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర డాక్టర్ సెల్ కార్యదర్శి హైమా సుబ్బారావు, స్పెషల్ ఆఫీసర్ రాజా దెబోరా, వేటపాలెం తహసీల్దార్ అశోక్ వర్ధన్, ఈఓఆర్డి రాజ్యలక్ష్మి, వేటపాలెం మండలం అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, జేసీఎస్ మండల ఇంచార్జి లేళ్ల శ్రీధర్, మాజీ సర్పంచ్ లు కట్టా గంగయ్య, కట్టా జార్జ్ సామ్యేల్, దంతం హనుమంతు, కర్ణ లక్ష్మణరావు, ఆవుల అశోక్, ఖాదర్, పృథ్వి చంద్ర మోహన్, గుత్తి రవి, పిన్నపరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిడుగు మస్తాన్, మిరియాల రాఘవయ్య, బూసం శ్రీను, వాయిల రమేష్, వెలంగారి వెంకటేశ్వ ర్లు, జమ్మి ప్రసాద్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



**రెండో సారి తిరిగి గుంటూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా తనను నియమించినందులకు గాను మాజీ శాసనసభ్యులు సీనియర్ కాంగ్రెస్ నేత లింగంశెట్టి ఈశ్వరరావు బుధవారం విజయవాడ ఆంధ్రరత్న భవన్ లో పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజును కలిసి కృతజ్ఞతలు తెలిపారు.**

## జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ భక్తులకు పంపిణీ



ఇంద్రకీలాద్రి, ప్రజాపాలన ప్రతినిధి : శరన్నవరాత్రుల సందర్భంగా ది ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతిష్టాత్మకంగా, అమ్మవారిని దర్శించుకొనటానికి వస్తున్న ఆ దేవి భక్తులకు, దాహార్తి తీర్చడానికి దృఢమైన సంకల్పంతో చేపట్టిన మజ్జిగ పంపిణీ కార్యక్రమం 4 రోజు మహాలక్ష్మి దేవి ఆశీస్సులతో విజయవంతంగా కొనసాగింది. ఈ రోజు 100 లీటర్ల మజ్జిగ భక్తులకు పంపిణీ చేయడం జరిగిందని ప్రెసిడెంట్ చందన మధు తెలిపారు. 4వ రోజు మజ్జిగ పంపిణీ దాతలు:శ్రీ లక్ష్మీ ప్రమోటర్స్ %఑%దెవలపర్సపి.రాధాకృష్ణ పుప్పాల నాగేంద్రబాబు %఑% ఫ్యామిలీ ఈ కార్యక్రమంలో ది ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు అసోసియేషన్లిప్రెసిడెంట్ చందన మధు,%఑% టీమ్, జోసెఫ్, సెక్రటరీ పూర్ణ , ఓంకార్,రాము, పండు, చక్రి, ,దారా రామకృష్ణ,కారె శ్రీనివాస్, శివ,రాము, శ్రీనివాస్,సర్వారావు, వెంకట్, మల్లి, వేణు, సునీల్,పండు, సింగ్,సంతోష్, తదితరుల ఆధ్వర్యంలో పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తి కి ఆర్థిక సహాయం



పెడన, ప్రజాపాలన ప్రతినిధి: నియోజవర్గంలోని ముంజులూరు గ్రామ నివాసి ఇటీవల ప్రమాదంలో గాయపడి కాలుకు శస్త్ర చికిత్స జరిగిన కారణంగా రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి నేనున్నానంటూ మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ ఈరోజు బాధిత కుటుంబాన్ని పరామర్శించి బాధితుడికి నిత్యవసర వస్తువులతో పాటు 10 వేల రూపాయలు నగదు అందజేశారు. బాధితుని ఆర్థిక పరిస్థితి గమనించిన రామకృష్ణ బాధితుడు కోలుకునే వరకు ప్రతినెలా పదివేల రూపాయలు పంపిస్తానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు అంతేకాకుండా వైద్యానికి అయ్యే ఖర్చులను కూడా అందిస్తానని అన్నారు. బాధితుని భార్య మాట్లాడుతూ మా ఆర్థిక పరిస్థితులు తెలుసుకొని మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ వెంటనే స్పందించి మా కుటుంబానికి అండగా ఉన్నారని వారి మంచి మనసుకు మేమంతా రుణపడి ఉంటామని రామకృష్ణ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గాదె శ్యాముల్, గడ్డం రాజు, పినిశెట్టి వేణు, కర్రీ మహేష్, మహమ్మద్ సమీర్, మణికంఠ,నరసింహ జనసేన పార్టీ నాయకులు గ్రామస్తులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ముందుకు సాగని కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం.

### శిలాఫలకాలకే పరిమితం




బద్వేలు, ప్రజాపాలన ప్రతినిధి: జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కడప ఉక్కు ఫ్యాక్టరీకి రెండు సార్లు శంకుస్థాపనలు చేశారు. కానీ అసలు నిజం మాత్రం వేరే ఉంది. అసలు కడప స్టీల్ ప్లాంట్ పనులు అసలు ప్రారంభమే కాలేదు. మొదటి సారి శంకుస్థాపన చేసి మూడేళ్లలో ఉత్పత్తి ప్రారంభం అన్నారు. మూడేళ్లలో ఉత్పత్తికాదు కదా మూడున్నరేళ్లకు మళ్లీ శంకుస్థాపన చేశారు. వెంటనే పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. తీరా చూస్తూ%ౌా% ప్రైవేటు కంపెనీకి భూములు కట్టబెట్టడం, తర్వాత అక్కడ చూస్తే జరుగుతున్నదేమీ లేదు. తమకు ఇచ్చిన భూమిని చదును చేసుకోవడం వరకే పనులు చేసింది జిందాల్ కంపెనీ. చంద్రబాబు హయాంలో ప్రైవేటు రంగంలో కడప ఉక్కు ఫ్యాక్టరీ శంకుస్థాపన చేశారు. విభజన చట్టం ప్రకారం కేంద్రం ఉక్కు ఫ్యాక్టరీ ఇస్తుందని చాలా కాలం ఎదురు చూసి ఇక మోసం చేసిందని డిసైడయ్యి%ౌా% ప్రైవేటు కంపెనీల భాగస్వామ్యంతో శంకుస్థాపన చేశారు. తాను రాగానే జగన్మోహన్ రెడ్డి అవన్నీ రద్దు చేసేశారు. చంద్రబాబు అంతా డూప్ కంపెనీలు తెచ్చారని తాను ఒర్జినల్ కంపెనీలు తెస్తానని ప్రకటించారు. ఓ బ్రిటన్ కంపెనీతో ఒప్పందం చేసుకున్నట్లుగా చెప్పారు. కానీ అది దివాలా తీసింది. తర్వాత చాలా ప్రముఖ కంపెనీల పేర్లు చెప్పారు. ఎవరూ ముందుకు రాలేదు. చివరికి పాత ఖాతా జిందాల్ తో శంకుస్థాపన చేయించారు. ఇప్పుడు కడప ఉక్కు ఫ్యాక్టరీ పనులే జరగడం లేదు. స్టీల్ ఫ్యాక్టరీకి అవసరమైన అనుమతులు కూడా ఇంత వరకూ సంపాదించలేదని తెలుస్తోంది. జిందాల్ కు అక్కడ ఫ్యాక్టరీ పెట్టడం ఇష్టం లేదని.. ఒత్తిడితోనే శంకుస్థాపన చేశారని అంటున్నారు. అయితే వివిధ రకాల పద్దతుల్లో అంగీకరించేలా చేసినా ఇప్పుడు మెల్లగా వెనక్కి తగ్గుతున్నారు. ప్రభుత్వం మారితే సహకారం లేదని ఆరోపణలు చేసి తప్పించుకోవచ్చన్న ప్లాన్ లో ఉన్నట్లుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 19,అక్టోబరు 2023

# ఉపా వేటలో 'ప్రజాస్వామ్యం'

ఉపా, ఎన్ఐఎ దాడులతో 'ప్రజాస్వామ్యం' వేటాడబడుతున్నది. ప్రాథమిక హక్కుల అణచివేతే ఉపా చట్టం అనేది జగమెరిగిన సత్యం. దానికి తోడు తెలుగు రాష్ట్రాల్లో గ్రేహౌండ్స్ లాగా చట్టవిరుద్ధమైన సంస్థగా ఉపా కేసుల దాడులకు ఎన్ఐఎ సహకరిస్తున్నది. ఉపా చట్టాన్ని ప్రారంభం నుండి ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు బలంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. పట్టించుకోకపోగా, అఖిల భారత స్థాయిలో హక్కుల సంఘాలలో, ప్రజా సంఘాల్లో నాయకత్వం వహిస్తున్న వారిని అదే ఉపా నిర్బంధాలకు బలి చేస్తున్న సత్యాన్ని మనందరం చూస్తున్నాం. ఆ నిర్బంధంలో భాగంగా ఇప్పటికే ఫాదర్ స్టాన్ స్వామి, పాండు నరోటె, కంచెన్ వరవరరావులు తమ జీవించే హక్కును వ్యవస్థీకృత హత్య రూపంలో కోల్పోయారు. అయినప్పటికీ ప్రతిపక్షాల దృష్టికి పౌరహక్కుల సంఘాలు తీసుకెళ్ళినప్పటికీ స్పందించడం లేదు. ప్రధానంగా బలమైన రాజకీయ పార్లమెంటరీ పార్టీలు ప్రభుత్వంతో సమానంగా బాధ్యత పడాల్సిన ప్రతిపక్షాలు కూడా నిర్లక్ష్యం వహిస్తున్నాయి. ఈ రాజకీయ పార్టీలన్నిటికీ ఎప్పుడో ఒకప్పుడు మేము కూడా అధికారంలోకి వస్తామని, ఇలా ప్రశ్నించే గొంతులు ఎప్పటికీ ఉండకుంటే బాగుంటుందనే ఉద్దేశంతోనే స్పందించడం లేదేమో. అంతేకాక తెలుగు రాష్ట్రాల్లోనైతే ఉపా నిర్బంధం విరసం వరవరరావు, ప్రొ. సాయిబాబాల సుదీర్ఘకాల నిర్బంధం ప్రజా సంఘాల కార్యకర్తలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఉపా, ఎన్ఐఎలు ప్రజాస్వామ్యాన్ని వేటాడుతున్నాయి. అందులో భాగమైన ప్రధానమైన నాలుగు వ్యవస్థలు కూలిపోతున్నాయి. దీనితో ప్రజల్లో ప్రజాస్వామ్యం పట్ల గౌరవం, విశ్వాసం సడలిపోతున్నది. వ్యవస్థల నిర్వీర్యం ప్రజాస్వామ్య సంక్షోభానికి అధికార, ప్రతిపక్ష పార్టీలే బాధ్యత వహించాల్సిన అవసరం ఉంది. నేడు ప్రధానంగా రాజకీయ నాయకులు అవినీతి కేసులలో కూరుకుపోయిన వారందరూ తమ నేరాన్ని సామూహికం చేసే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగా కులాన్ని, వర్గాన్ని, ప్రాంతాన్ని వాడుకొని మేధావులు కూడా మాట్లాడాలని ఉచిత సలహాలను బహిరంగం చేస్తున్నారు. ప్రజాస్వామ్యంపై విశ్వాసం లేని వాళ్లే పాలకులుగా మారితే రాజ్యం పోలీస్ మయంగా మారుతుంది. ప్రజా సంఘాలు, పౌర హక్కుల సంఘాలు ఒకప్పుడు టాడా, పోటా, బూటకపు ఎన్‌కౌంటర్‌లు లాంటి ముతాల నిర్బంధాలను ఎదుర్కొని ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలనే ప్రయత్నంలో ఉన్నాయి. కానీ ప్రభుత్వాలే ప్రజలకు ప్రజాస్వామ్యం అవసరం లేదని నియంతృత్వాన్ని అమలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయి. ప్రజా సంఘాలపై ఉపా నిర్బంధం ప్రజాస్వామ్యంపై నిర్బంధంగా ప్రజలందరూ భావించాల్సిన అవసరం ఉంది. 2014 ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత సంఘ్ పరివార్ రహస్య రాజకీయ ఎజెండాని నేడు బహిరంగంగా అమలు చేస్తున్నది. విశ్వాసాలను విద్వేషాలుగా మార్చి విధ్వంసం సృష్టించే సంఘ్ పరివార్ భావజాలానికి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా అది నేరమవుతున్నది. ఉత్తరం రాస్తే, కార్టూన్ గీస్తే, పుస్తకం పట్టుకుంటే, ఫోటో తీస్తే, ముద్దాయిని ఇంటర్వ్యూ చేస్తే, వ్యాసం రాస్తే, ఉపన్యాసం ఇస్తే, నిజాన్ని తెలుసుకునే ప్రయత్నం చేస్తే, నిజాన్ని నిర్భయంగా మాట్లాడితే, విమర్శిస్తే, ఉత్తరంలో మనకు ఇష్టమైన పదాలు వాడితే దేశద్రోహం అవుతుంది, రాజద్రోహం అవుతుంది. మన దేశంలో అత్యంత తీవ్రమైన నేరాలు మోపబడాలంటే మారణాయుధాలు, పేలుడు పదార్థాలు, తుపాకులు అవసరం లేదు. వారు ఏ రంగంలో పని చేసినా, దేశద్రోహులుగా, తీవ్రవాదులుగా, హింసావాదులుగా చిత్రీకరిస్తున్నారు. కార్మిక రంగంలో పని చేసే నేతలైనా, హక్కుల కోసం మాట్లాడే నాయకులైనా, పీడిత ప్రజల కోసం రచనలు చేసే రచయితలైనా, నిజాన్ని నిర్భయంగా ప్రకటించే పత్రికా సంపాదకులైనా, దళిత నాయకులైనా, ప్రజా ఉద్యమాలపై జరిగే చట్ట వ్యతిరేక హింసను ప్రశ్నించేవారు ఉన్నత విద్యావంతులైనా, పర్యావరణం కోసం పాటుపడే వారైనా ఇక్కడ దేశద్రోహులుగా చిత్రీకరించబడుతున్నారు. ప్రజల జీవన పరిస్థితుల్లో మార్పు కోసం, దోపిడీ అణచివేతల రద్దు కోసం, ప్రజాస్వామిక ఆకాంక్షలు కోసం నిబద్ధతతో పని చేసే మేధావులను, ప్రజాస్వామిక వాదులను అక్రమ కేసుల్లో ఇరికించి, అత్యంత నిరంకుశమైన ఉపా చట్టం క్రింద అరెస్టు చేసి ఏళ్ల తరబడి జైళ్లలో నిర్బంధిస్తున్నారు. లేదా వారి జేబు సంస్థలైన ఇడి, సిబిఐ, ఎన్ఐఎ లాంటి చట్ట వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక సంస్థలతో దాడులు చేయించి ప్రశ్నించే గొంతును నొక్కేస్తూ ఉన్నారు. అందులో భాగంగానే కేంద్ర హోం మంత్రి అమిత్ షా కనుసన్నల్లో నడిచే 'నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఎ) ద్వారా 2- అక్టోబర్ -2023న తెలుగు రాష్ట్రాలలో 'గాంధీ జయంతి రోజు' తెల్లవారుజామునే కుల నిర్మూలనా పోరాట సమితి, చైతన్య మహిళా సంఘం, పౌర హక్కుల సంఘం, దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం, ప్రగతిశీల కార్మిక సమాఖ్య, విప్లవ రచయితల సంఘం, మానవ హక్కుల వేదిక, ఇండియన్ అసోసియేషన్ పీపుల్స్ లాయర్స్, అమరుల బంధు మిత్రుల సంఘం, ప్రజా కళామండలి నాయకుల ఇళ్లలో సోదాలు చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో 53 చోట్ల, తెలంగాణలో 9 చోట్ల మొత్తంగా 62 మందిపై దాడులు చేసింది. సత్యసాయి జిల్లా కదిరిలో ప్రగతిశీల కార్మిక సమాఖ్య నాయకుడు రామక్క గారి చంద్రను లేని తుపాకీ, 14 తూటాలు ఉన్నాయని అరెస్టు చేసింది. కడప జిల్లా పొద్దుటూరు పట్టణంలోని చైతన్య మహిళా సంఘం పద్మ ఇంట్లో 13 లక్షల రూపాయలు, డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నామని ఎన్ఐఎ తెలిపింది. ఎన్ఐఎ దాడికి గురైన ప్రతి సంఘ సభ్యుల సెల్ ఫోన్లతో పాటు వారి కుటుంబ సభ్యుల సెల్ ఫోన్లు, ల్యాప్ టాప్లులు, ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకుంది. 2020 నవంబర్ 23న అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ముంచింగిపుట్ పోలీసులు అరెస్టు చేసిన పాంగి నాగన్న విచారణలో వెల్లడించిన సమాచారం మేరకు తాజాగా ఈ సోదాలు నిర్వహించినట్లు ఎన్ఐఎ ప్రకటించింది. ఒంటరిగా, ప్రజాస్వామ్యవాదిగా తన అభిప్రాయాలను వెలిబుచ్చే అవకాశాల్ని పూర్తిగా రద్దు చేస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రంలోనే కాదు, మణిపూర్ రాష్ట్రానికి చెందిన ప్రొఫెసర్ సెంట్రల్ యూనివర్సిటిలో అక్కడ జరుగుతున్న మారణ హోమంపై తమ అభిప్రాయాలను వెలిబుచ్చినందుకు వారిని కూడా నేరస్థులుగా పరిగణించే హీనస్థితికి ప్రభుత్వాలు దిగజారిపోయాయి. మరి రాజకీయ పార్టీలన్నీ ప్రజాస్వామ్య ఆచరణతో తమ చిత్తశుద్ధి కలిగి ఉన్నాయంటే అది అసలే లేదు. మరి బుద్ధిజీవులు ఏమి చేయాలి, చివరికి ప్రజాస్వామిక వాదులుగా సమాజంలో జీవించలేని స్థితిని ప్రభుత్వాలే కల్పిస్తున్నాయి. బెంగళూరుకు చెందిన ప్రొ. అనంతమూర్తి గుజరాత్ మారణహోమం తర్వాత కేంద్రంలో మోడీ ప్రధాన మంత్రి అయితే దేశంలో ప్రజాస్వామ్యం అడుగంటుతున్నదని అన్నందుకు ఆయనపై అమలైన ఫాసిస్టు నిర్బంధంతో గుండెపోటుతో చనిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాజకీయ పార్టీలలో ప్రజాస్వామ్య ఆచరణ లేకపోతే ప్రజల్లో కూడా ఉండొద్దనే సంకుచితమైన ఆలోచనలో రాజకీయ పార్టీలు ఉండడం మన దౌర్భాగ్యం. ఒక ప్రజాస్వామిక చర్యకు అవకాశం లేకుండా రాజకీయ పార్టీలు తమ ఆచరణలో వస్తున్న తప్పులను సరిదిద్దుకోవడమనేది అసంభవం. నేటి తప్పులను సరిదిద్దుకోలేకపోతే ఇంకా పెద్ద తప్పులను చేయాల్సిన పరిస్థితి వస్తుందనేది చరిత్ర చెబుతున్న పాఠం. 1975 ఎమర్జెన్సీ తర్వాత ప్రాథమిక హక్కులు రద్దయిన స్థితిలో పూర్తిగా జీవించే హక్కు ప్రమాదంలో పడింది.

# ఎన్నికలమ్యానిఫెస్టోలో లేని ఉపాధికల్పన

కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎన్నికల ప్రణాళికలను విడుదల చేశాయి. బిజెపి ఎన్నికల ప్రణాళిక వీటికి భిన్నంగా ఏమీ ఉండదు. ఆయా ప్రధాన పార్టీలు ఎన్నికల ప్రణాళికలో పేర్లు వేరైనప్పటికీ సామాన్య అంశాలు చాలా ఉన్నాయి. ఆసరా పథకం, సబ్సిడీ పై గ్యాస్ సిలిండర్, రైతుబంధు, కళ్యాణలక్ష్మి, స్వంత ఇల్లు మొదలైనవి వీటిలోని సామాన్య అంశాలు. ఉపాధి కల్పన గురించి ప్రత్యేక శ్రద్ధ, ఆసక్తి ఈ ప్రణాళికల్లో లేవు. ఓటర్లకు ఆకర్షణీయంగా ఓట్లు వేయించుకోవడానికి పరిమితమైన సంక్షేమ పథకాలు బడ్జెట్ల కేటాయింపు వీటిలల్లో కనపడుతుంది. పదేళ్ళక్రితం లక్షలాది మంది విద్యార్థులు, యువకులు ఉద్యోగాల కోసం ఎదురుచూశారు. ఈ పదేళ్ళలో అలా చూసేవాళ్ళు రెట్టింపయ్యారు. అయినా వీరి గురించి ఎన్నికల ప్రణాళికల్లో శ్రద్ధ లేదు. కుల వృత్తులవారీగా చేపడుతున్న పథకాలు అవి విద్యావంతులకు సంబంధించినవి కావు. విద్యావంతులైన బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఉపాధికల్పన కోసం చిన్నకారు పరిశ్రమలు, వ్యాపారాలు, ట్యాక్సీ సర్వీసు సెక్టార్ లోన్ల గురించి ఊసే లేదు. ఐదారేళ్ళుగా వీటికి బడ్జెట్లే లేవు. వ్యవసాయంలో రైతుబంధు పేరిట, రుణాల మాఫీ పేరిట లక్ష కోట్లకు పైగా ప్రజల ధనం ఇచ్చేశారు. కానీ చేతివృత్తులు చేసుకుంటున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాల వారికి బడ్జెట్లో ప్రాధాన్యత ఇవ్వలేదు. రైతు రుణమాఫీ అని మాట్లాడుతుంటారు. ఉత్పత్తి కులాల, సేవా కులాల రుణమాఫీ ఊసే లేదు. ఆత్మహత్యలు ఆగిపోవడం లేదు. ఐదెకరాల లోపు రైతులకు రైతుబంధు అవసరమే. కొంత రుణమాఫీ అవసరమే. ఐదెకరాల పైన కుటుంబాలకు, బూపట్టా దారులకు రైతుబంధు, రుణమాఫీ అనవసరం. వీటిని ఇచ్చి వారిని లక్షాధికారులను చేస్తున్నారు. ఎవరబ్బ సొమ్మని వీరికి ఇస్తున్నారు. కనీసం ఆ భూమి దున్నే కౌలుదారులకు రైతుబంధు, రుణమాఫీ నిరాకరిస్తున్నారు. దీనివల్ల జరిగే నష్టాలు ఎన్నో. 50 యేళ్ళుగా అనేక పార్టీలు ఉద్యమాలు చేసి వ్యవసాయ భూములను సాధించుకున్న పేదలు రైతుబంధు వల్ల భూములు కోల్పోయారు. ధరణి అనే కొత్త విధానం ఒక మోసపూరితమైన పథకం. 40 శాతం భూములు కిరికిరిలో పడడమే ఇది ఎంత మోసపూరితమో తెలుపుతుంది. దీంట్లో భూమి మీద దున్నుకుంటున్న అనుభవదారు కాలమ్, కౌలుదారు కాలమ్ తీసేశారు. ఇందులో ఒక పెద్ద మోసం ఉంది. దీనివల్ల లక్షలాది ఎకరాలు పేద ప్రజల నుండి తిరిగి భూస్వాముల పరమయ్యాయి. ఎందుకంటే ఉద్యమం చేసి దున్నుకున్న భూములు, అనుభవదారు కాలమ్ కిందే ఉండేవి. ఈ విషయం పట్ల వామపక్షాలు, నక్సలైట్లు, మావోయిస్టులు కూడా మాట్లాడకపోవడం చాలా విషాదకరమైన విషయం. ధరణిని, రైతుబంధు విధానాన్ని, రుణమాఫీ విధానాన్ని వెంటనే రద్దు చేయడం అవసరం. పాత విధానంలోకి తిరిగి రికార్డులను మార్చడం అవసరం. గ్రామ పంచాయితీ స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో సభలు నిర్వహించి ఎవరి భూములు ఎవరియో, ఎవరు దున్నుకుంటున్నారో వారికే కేటాయించడం ద్వారా సామాజిక సంఘర్షణ, సామాజిక అసమానతలు నిర్మూలించడం అవసరం. ఆంధ్రాలో కౌలుదారులకు రైతుబంధు ఇస్తున్నప్పటికీ తెలంగాణాలో ఇవ్వకపోవడంలో గల మోసమేమిటంటే రైతుబంధు, ధరణి ద్వారా కమ్యూనిస్టులు, నక్సలైట్లు దశాబ్దాలుగా ఎన్నో ఉద్యమాలు చేసి, రాళ్ళు రప్పల భూమిని సాగుయోగ్యం చేసుకున్న తర్వాత ఆ భూమిని అప్పనంగా ప్రభుత్వం, భూస్వాములు కైంకర్యం చేసుకోవడానికి ఉపయోగపడుతున్నది. అసలు లక్ష్యం ఇదే. ఒక్క కలం పోటుతో లక్షలాది రైతాంగం ఉద్యమాల ఫలాలను నీరుగార్చి వమ్ము చేసిన గొప్ప మోసపూరిత పథకం రైతుబంధు, ధరణి. ప్రభుత్వ ఉద్యోగాలు పరిమితం. వాటిని కూడా సరిగా నింపడం లేదు. నిరుద్యోగ భృతి జాడ లేదు. ఆసరా పథకం మూడు వేలు, ఐదు వేలు ఇచ్చినట్టుగా కూడా నిరుద్యోగులు పనికిరావడం లేదు. విద్యావంతులు అంతా సంఘటితంగా, అసంఘటితంగా ఉడిపోతున్నారు. వారిని పట్టించుకునేవారే




లేరు. ముప్పై లక్షలమంది నిరుద్యోగులుగా ఉద్యోగాల కోసం నమోదు చేసుకున్నారు. ఇందులో చాలామేరకు ఇతర ఉద్యోగాలు చేస్తున్నవారే అని కేటిఆర్ ఒక ఇంటర్వ్యూలో అన్నారు. అది నిజమే. అయితే అర్హతకు తగిన ఉద్యోగం, ఉపాధి కోసం ప్రతి ఒక్కరు తన్లాడతారు. దానికి చేయూతనివ్వడం ప్రభుత్వం యొక్క సమాజం యొక్క బాధ్యత. ఉన్నత విద్యావంతులు పిడుకలు చేసుకొని, బజ్జీలు చేసుకొని, ఇడ్లీలు చేసుకొని బతుకవచ్చు అని చెప్పే మాట హాస్యాస్పదమైనది. విద్య అర్హతకు సరియైనటువంటి కల్పనే సమాజం ఎదగడానికి, సంపద పెరగడానికి తోడ్పడుతుంది. కేంద్ర నాయకులకు, రాష్ట్ర నాయకులకు ఈ విషయం తోచకపోవడం విషాదకరమైన విషయం. ఎన్ని ఆకర్షణీయ పథకాలు పెట్టినా చాలా సెక్షన్లు ఈ పథకాల వెలుపలే ఉండిపోయాయి. ఉదాహరణకు ఆటో డ్రైవర్లు, కారు డ్రైవర్లు ఓన్ యువర్ ఆటో, ఓన్ యువర్ క్యాబ్ స్కీమ్‌తో సహకరిస్తే పదిహేను లక్షలమంది డ్రైవర్లకు ఆదాయం రెట్టింపవుతుంది. ఇండ్లల్లో పనిచేసే మహిళా కార్మికులు రోజుకు మూడు, నాలుగు ఇండ్లల్లో పనిచేస్తారు. వారికి ఇచ్చే వేతనం అతి తక్కువ. రాష్ట్రంలో పదిలక్షల మంది మహిళా పనిమనుషులున్నారు. వీరికి ఆసరా పథకం ఇవ్వాలని ఎవరికీ తోచడం లేదు. కనీసం వారికొక గుర్తింపు కార్డు, ప్రావిడెంట్ ఫండ్ పెట్టాలని కూడా తోచడం లేదు. బీడీ ఆకు తెంపే గిరిజనులు, వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు రావాల్సిన బోనస్‌లు, చేయూత గురించి చర్చే లేదు. ఐదు లక్షలమంది యేడాదిలో మూడు నెలలు పని చేసినా, యేడాదికి సరిపోయే ఆధాయం నగదు సంపాదించుకునే మార్గాల్లో ఇదే ప్రధానమైంది. వారి ఊసే లేదు. 2004 నుంచి గత ఇరవై యేళ్ళుగా లక్షలాది విద్యార్థులు, యువకులు తెలంగాణ రాష్ట్రం వస్తే ఉపాధి, ఉద్యోగాలు లభిస్తాయి అని అనుకున్నారు. వారి ఆశలు నెరవేరలేదు. పిహెచ్‌డి చేసినవాళ్ళు పోలీసు ఉద్యోగాలకు అప్లయ్ చేశారు. ఇదీ మన దుస్థితి. అన్ని యూనివర్శిటీలలో 75 శాతం దాకా అధ్యాపకులే లేరు. కనీసం 30 వేలమందికి లెక్చరర్లుగా, రీడర్లుగా అవకాశాలు ఉన్నాయి. దాంతోపాటుగా కొత్త కోర్సులు ప్రవేశపెట్టడం ద్వారా ఉపాధికల్పన పెరుగుతుంది. గల్ఫ్‌లో 35 లక్షలమంది ఉపాధి పొందారు. పొందుతున్నారు. అనగా సుమారు కోటిమంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ వలసలపై ఆధారపడి బతుకుతున్నారు. వీరి సంక్షేమం కోసం ప్రత్యేకమైన ప్రణాళికలేమీ లేవు. వారు తెచ్చే విదేశీమారక ద్రవ్యం కేంద్రానికి, రాష్ట్రానికి ఎంతగానో ఉపయోగపడుతున్నది. అందులో సగమైనా, పావు వంతైనా వీరి సంక్షేమం కోసం, వీరి కుటుంబాల అభ్యున్నతి కోసం, జీవనభద్రత కోసం అక్కడికి వెళ్లివచ్చిన తర్వాత నూతన ఉపాధి, నైపుణ్యాలు సాధించుకోవడం కోసం ప్రత్యేక శిక్షణ, చేయూత, సబ్సిడీ మొదలైనవి వాటి గురించిన ఆలోచనే లేదు. కేరళలో ఈ విషయంలో కొంత చేస్తున్నారు. అది కూడా రాష్ట్రంలో చేయడంలేదు. ఎందువల్ల? ఎందువల్లంటే వీరంతా బీసీ, ఎస్సీ, ఎస్టీలు. పేదలు. ఈ విషయానికి వస్తే మొత్తం ఎన్నికల ప్రణాళికలో బీసీ, ఎస్సీ, ఎస్టీల పట్ల నిర్లక్ష్యమే కనపడుతుంది. రైతుబంధు బీసీల కోసం పెట్టింది కాదు. ఇలా ఎన్నైనా చెప్పవచ్చు. పట్టణాల అభివృద్ధి, వికేంద్రీకృత అభివృద్ధిలో భాగంగా ప్రతి పట్టణానికి రింగు రోడ్డు, ఒక పారిశ్రామిక వాడ, అక్కడ ఉపాధి కల్పన అనే ఊసే లేదు. దీని ద్వారా వలసలను అరికట్టవచ్చు. చేపల కోసం చెరువులను, ప్రాజెక్టులను మత్స్యకారులకు కేటాయించడం ద్వారా ఉపాధి కల్పిస్తాము అనే ఊసే లేదు. వ్యవసాయంలో వరి పంట పెరుగుతున్నది. సంతోషిస్తున్నారు. పప్పు దినుసులు, వంట నూనెలు దిగుమతి చేసుకోవాల్సి వస్తున్నది. వీటిని అభివృద్ధి పరచడం కోసం, ఉపాధి కల్పన కోసం చర్చే లేదు. విద్యుత్ వినియోగంలో సోలార్ విద్యుత్ ప్రాధాన్యత మాట వరుసకు కూడా చెప్పడం లేదు. లక్షలాది ఉపాధ్యాయ శిక్షణ పొందిన యువతరం, ఉన్నత విద్యావంతులు వారి సేవలను ఉపయోగించుకోవడానికి గౌరవ వేతనంతో కొన్ని ప్రణాళికలు చేపట్టి పని కల్పించడం ప్రభుత్వం బాధ్యత. ఈ విషయంలో ఏ పార్టీ మాట్లాడటం లేదు. ఉదాహరణకు ప్రత్యేక ఆసరా పథకం వలె నెలకు ఐదు వేలు తక్కువ కాకుండా పదివేల దాకా ఇస్తామని ఆయా శిక్షణ పొందిన ఉపాధ్యాయులను కాళీలున్న స్కూళ్ళలో 50 వేలమంది దాకా తీసుకోవచ్చు. తద్వారా స్కూళ్ళలో ఉపాధ్యాయులు లేని కొరత తీరుతుంది. వీరికి ఉపాధ్యాయ ఎంపికలో వెయిటేజి మార్కులు కలపడం వల్ల ఉత్సాహంగా పని చేస్తారు. ఉపాధ్యాయులను గ్రూపు-2 కన్నా కిందిస్థాయి ఉద్యోగులను, జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ద్వారా ప్రతి ఆరు నెలలకొకసారి నియామకాలు చేపడితే చాలామందికి అవకాశాలు లభిస్తాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఒకేరోజు, ఒకే పరీక్షా పత్రంతో పరీక్షలు నిర్వహించడం ద్వారా మూడు, నాలుగు చోట్ల అభ్యర్థులు రాసే బాదరబందీ తొలగించవచ్చు. అందరికీ ఒకే రకమైన మార్కులు కూడా ఉంటాయి. టెంత్, ఇంటర్ పరీక్షల వలె వీటిని అందరికీ ఒకటిగా ఒకేసారి, ఒకేరకమైన పరీక్షలు నిర్వహించడం అవసరం. పబ్లిక్ సర్వీస్ కమిషన్ భారం తగ్గించడం అవసరం. నూతన ఉపాధి కల్పనలో భాగంగా యువకులకు బహుళార్థ శిక్షణ ఇచ్చి భారత రాజ్యాంగం విలువలు, నైతికత వ్యక్తిత్వ నిర్మాణం, ఆరోగ్యం, వైద్యం, ఆధునిక విద్య గురించి గతంలోని మలేరియా, కలరా వలె ఒక లక్షమందికి గౌరవ వేతనంతో ఉపాధి కల్పించవచ్చు. మనసుంటే మార్గం ఉంటుంది. అందరికి సంబంధించిన ప్రజల సొమ్మును కొందరికే దానం చేస్తున్నారు. ముఖ్యంగా రైతుల రుణమాఫీ, రైతుబంధు నిజంగా వ్యవసాయం చేసే కౌలుదారులకు అందడం లేదు. రైతుబంధు మానేసి ఎవరైతే భూమి మీద కౌలు చేస్తున్నారో వారికి మాత్రమే కౌలుబంధు ఇవ్వడం వల్ల నిజమైన పేదలకు అందుతుంది. అసంఘటిత కార్మికులకు, కూలీలకు ప్రావిడెంట్ ఫండ్ ఖాతా ఏర్పాటు చేసి అన్ని సబ్సిడీలను ఆయా పథకాల నగదును ఇందులో జమచేసి అన్నిటికీ ఆధార్ కార్డ్ వలె సమగ్రంగా ఉపయోగపడేవిధంగా ఈ స్కీమును ప్రవేశపెడితే ప్రజల పొదుపు పెరుగుతుంది. ప్రజలకు భరోసా పెరుగుతుంది. 2003లో కేంద్రంలో ప్రవేశపెట్టిన ఈ బిల్లు ప్రభుత్వాల మార్పుతో అక్కడే ఆగిపోయింది. వెస్ట్ బెంగాల్‌లో దీన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకాన్ని అమలు పర్చడం ద్వారా పనిచేసే ప్రజలందరు ఒక పరిధిలోకి వస్తారు. కనీస జీవన భద్రత ఏర్పడుతుంది. ఐదు లక్షలు రూపాయలు ఇన్సూరెన్స్ వంటివి కూడా దీని ద్వారానే ఇవ్వవచ్చు. 2004లో అనేక పార్టీలు ఎన్నికల ప్రాణాళికలో ఏం చేర్చాలని విద్యావంతులు, మేధావులను వ్యక్తిగతంగా అడిగేవారు. ఇప్పుడు తమకు తామే నిర్ణయించుకుంటున్నారు. అప్పుడు పనికివచ్చిన మేధావులు ఇప్పుడు పనికిరాకుండా పోయారు. అందువల్ల రాజకీయ ప్రయోజనాలు తప్ప, ఓటు బ్యాంకు ప్రయోజనాలు తప్ప, సామాజిక ప్రయోజనాలు, సామాజిక అభివృద్ధి, సంపద పెంపు సంబంధించిన అంశాలు ప్రధాన పార్టీల ఎన్నికల మ్యానిఫెస్టోలో లేకుండా పోయాయి. ఇదొక దురదృష్టకర పరిణామం. ఇప్పటికైనా ఆయా పార్టీలు ఆయారంగాల నిపుణులను సంప్రదించి సంపద పెంపు గురించి, ఉపాధి కల్పన గురించి, అసంఘటిత ప్రజల జీవన భద్రత గురించి ఉన్నత విద్యావంతులకు ఉద్యోగకల్పన గురించి ఆలోచనలను సేకరించడం ఎంతో అవసరం.

**బి ఎస్ రాములు**

# ఆత్మస్థైర్యాన్ని నింపడమే గెలుపు

వారు అవమానాన్ని అధిగమించారు.
వారు అవమానాన్ని
జయించారు కూడా.
ఏది విజయం ?ఏది ఓటమి?
ఆత్మస్థైర్యాన్ని నింపడమే గెలుపు.
ఎవరు వాగ్గేయకారులు ?
జనం గుండెల్లో అగ్నిచ్ఛటలు
రగిలించినవారా ?
రాళ్ల సందుల్లో రాగాలాపన చేసినవారా ?
ఆవెంకటాచలపతిని పూలతో
ఊరేగిస్తున్నారు.
అన్నమయ్య శృంగార కీర్తనలు
ఆలపిస్తున్నారు.
రాళ్లకు పాన్పులేస్తున్నారు.
రాయలసీమ అంతా జ్వరాలతో
జనం కునారిల్లుతున్నారు.
ఒకచోట పూలు - బుక్కాయిలు
మేళ తాళాలు.
మరొకచోట కూడు లేక
కుండా చట్టి కట్టుకుని వలసలు.
నల్ల డబ్బంతా బెజవాడ
కొండకు చేరుతుంది.
దుర్గమ్మ పేరుతో కోటలు, దర్గాలు
కట్టుకుంటున్నారు.
అమ్మ చూస్తూ ఉండగానే
బంగారం పోయింది.
చీరల వేలంలో వాటాలు పొందారు.
ఒకప్రక్క కృష్ణానది పరీవాహంలో
మురుగు వాసన.
మరోప్రక్క కొండ అంచుల్లో సాంబ్రాణి వాసన.
మతం శృంగారభరితమైంది.
దోపిడీకిప్పుడు మతమే సింహద్వారం.
ఆకాశాన్ని, భూమినీ
తాళాలుగా వాయించిన
ఆ గజ్జెల వీరుడు డప్పు కొడితే
కొండల్లో నుండి సింహాలు మైదానాల్లోకి
దుమికాయి.
ఆ కుండల మీద కురుస్తున్న
వాన చినుకులకు ఆ బుడ్డోడు
చిందేశాడు.
ఎవరు ఆ నృత్యకారులు ?
వేసిన అడుగే వేస్తున్నారు ?!
శతాబ్దాలుగా తిప్పిన చేతులే తిప్పి
కోట్లకు పడగలెత్తారు ?!
ఆ తల్లి గుండె సొద
అలతి అలతి పదాలతో అల్లినవాడు నక్షత్ర
మండలంలో
కొలువుదీరాడు.
ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నాడు.
భాషకు పుట్టినిల్లు తల్లేగా !
కూతురుకు గజ్జెల పట్టాలు కట్టి
జడలు అల్లుతున్నప్పుడు
అమ్మ కళ్ళు మెరుస్తున్నాయి.
తల్లి వొడే అనంత
సాహిత్యానికి వేదిక.
తల్లిని నిర్లక్ష్యం చేస్తున్న సమాజం
ఒట్టిపోతుంది కదా !
వాళ్లు వారి పాదాల దగ్గర జీవిస్తున్నారు.
చెప్పుల కు రంగులు అద్దుతున్నారు.
బానిసలు ఏదో అధీనతలో
బతుకుతారు కదా!
దోసి లొగ్గటం వారి దినకృత్యం.
వారి ముఖాల నిండా
రంగులు పులిమారు.
రూపురేఖలు తెలియడం లేదు.
ఆ గోరింటాకు చెట్టుపై
రెండు చినుకులు పడ్డాయి.
ఆకు మొనలు తేలాయి.
ఎంత సొగసు !
నాటిన మొక్క చుక్క నీరందక
ఎండిపోతుంది. పంటేసినోడి ముఖంలో
నెత్తురు చుక్క లేదు.
పండుగలు - పటాసులు ఆర్భాటాలు !
అప్పు అనే వ్యసనాన్ని
అందరికీ నేర్పారు. మనిషికి శాంతి లేదు.
అశాంతే ఒత్తిడికి మూలం.
గుండె కొట్టుకుంటూ కొట్టుకుంటూ
హఠాత్తుగా ఆగిపోతుంది!
దానిపై పెద్ద పెద్ద బండలు పెట్టారు.
నీరూ ,గాలీ, వెలుతురు
అన్నీ కల్మషం అయ్యాక
జీవితం అంతా దుర్భరమేగా !
నెల మొదట్లో విందులు, వినోదాలు.
నెల చివర్లో అప్పుల కోలాటాలు.
అంతా అలజడి - ఆరాటం.
శాంతి లేని జీవితాలు.
రాజ్యం మద్యం మత్తులోకి ప్రజల్ని
నెడుతుంది.
విషం బొట్లు రెండు గొంతులో వేసి
మరణానికి దారులు తీస్తుంది.
అన్నం వడ్డించాల్సిన చేత్తో
ఆయువుల్ని తీసే ద్రవాలు పోస్తుంది.
రాజ్యం అంటే ప్రజల క్షేమాన్ని
కోరేది కాదా?!
దేశమంటే మత్తు పానీయాలు,
మాదకద్రవ్యాల కుహరమా !?
బిడ్డను రక్షించుకోలేని తల్లి
తల్లిని రక్షించుకోలేని బిడ్డ.
అంతా ఆర్తనాదమే !
అంతా కక్షలు, కార్పణ్యాలు ద్వేషపూరితమైన దేశం !.
మళ్లీ ప్రజలకు పునరుత్తేజం కావాలి.
రాజ్యాన్ని ఎదిరించగల శక్తి సామర్థ్యాలు
కావాలి.
అంబేద్కర్ మార్గమే
పోరాటానికి దివ్వె. పిడికిళ్లు బిగించండి.
సమసమాజ స్థాపనే
మన కర్తవ్యం.

**మహాకవి డాక్టర్ కత్తి పద్మారావు**

# జగనన్న ఆరోగ్య సురక్ష'కు అద్భుత స్పందన..

## నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి.): ప్రతి ఒక్కరి ఆరోగ్యంపై సీఎం జగన్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాడని రాష్ట్రంలో జగనన్న ఆరోగ్య సురక్షకు అద్భుత స్పందన ఉందని నరసరావుపేట శాసన సభ్యులు డాక్టర్. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం నరస రావుపేట మండలంలోని పెట్లూరి వారి పాలెం గ్రామంలో సచివాల యం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు వైద్య సిబ్బంది కలిసి ప్రారంభిం చారు.ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉంటేనేవ రాష్ట్రం అన్నిరకాలుగాఅ భివృద్ధి చెందు తుందని..ఆ ఉద్దేశంతోనే సీఎం జగన్ ఈ కార్యక్రమాన్ని ప్రతి ష్ఠాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. కేవలం ఒక రోజు ఆరోగ్యం పరీక్షించి మొక్కుబడిగా కాకుండా ఎవరైతే దీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారో వారు సంపూర్ణ ఆరోగ్యవంతులయ్యే వరకూ వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకునేలా సీఎం జగనన్న ఆదేశించారన్నారు. అలాగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ ఆరోగ్య ఆసరా గురించి కూడా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం కూడా ఒక భాగమ న్నారు. ఆరోగ్యశ్రీ సేవలు ఏ రకంగా పొందుతారనే విషయాన్ని ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తారన్నారు. ఆరోగ్యశ్రీ సేవలు పొందిన తరువాత సంబంధిత రోగికి అవసరమైన మందులు అందేలా, ఆ మేరకు పర్యవేక్షణ ఉండేలా తగిన రీతిలో ఆరోగ్య సురక్ష ద్వారా మ్యాపింగ్ చేస్తామని తెలిపారు. సమయానికి మందులు అందేలా, మళ్ళీ అవసరమైన పరీక్షలు చేయించేలా..అన్ని రకాలుగా వైసీపీ ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రక్తపోటు, మధుమేహంతో పాటు ఇంటి వద్దే ఉచితంగా ఏడు రకాల వైద్య పరీక్షలను వైద్య సిబ్బంది చేస్తారని చందన తెలిపారు. ఏ ఒక్కరూ అనారోగ్యంతో ఉండకూడదనే లక్ష్యంతో సీఎం జగన్ అన్ని విధాలైన చర్యలు తీసుకుం టున్నారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు..ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ఎంపీపీ, వైస్-ఎంపీపీ, మండల కన్వీనర్, ఎంపిటిసిలు సర్పంచులు, ఉప సర్పంచులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, సొసైటీ అధ్యక్షులు, సొసైటీ సభ్యులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, సచివాలయ కన్వినర్ లు, సచివాలయ గృహసారథులు, సోషల్ మీడియా కన్వీనర్ లు, జగనన్న అభిమానులు మరియ వివిధ హెూదాలలో ఉన్న నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపలో వెల్లివిరుస్తోన్న నవరత్నాలు

### రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో గడపగడపలో ఆనందం వెల్లివిరుస్తోందని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. బుధవారం 01 వ డివిజన్ 001 వ వార్డు సచివాలయం పరిధిలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఉద్ధంటి సునీతతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గాంధీజీ కాలనీలో విస్తృతంగా పర్యటించి 195 గడపలను సందర్శించారు. సంక్షేమ పథకాలు అమలు తీరును ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, అర్హులందరికీ ప్రభుత్వ సాయం అందేలా చూడటమే గడప గడపకు మన ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని మల్లాది విష్ణు తెలిపారు. అలాగే ప్రజావసరాలను ఎప్పటికప్పుడు సర్వేల ద్వారా తెలుసుకుంటున్న సీఎం జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష, జగనన్న ఆరోగ్య సురక్ష వంటి వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారన్నారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి గ్రీవెన్స్ స్వీకరించారు. తాగునీటి విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చివరి గడప వరకు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. గంగిరెద్దుల దిబ్బ నుంచి ఈ ప్రాంత ప్రజలకు త్వరలోనే కృష్ణా జలాలను అందిస్తామని తెలియజేశారు.ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ఏపీలో పేదరికం సగానికి సగం తగ్గిందన్నారు. అది చూసి ఓర్వలేక తెలుగుదేశం సోషల్ మీడియా విష ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో విలువలను దిగజారుస్తూ, అసభ్యకర పోస్టులతో రాజకీయాలను కలుషితం చేస్తోందని ఆరోపించారు. ఫేక్ ఐడీలతో తప్పుడు పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు ఉంటాయని మల్లాది విష్ణు హెచ్చరించారు. కార్యక్రమంలో ఈఈ(ఇంజనీరింగ్) శ్రీనివాస్, డీఈ గురునాథం, ఏఈ వెంకటేష్, సీడీఓ జగదీశ్వరి, నాయకులు కొండా మహేశ్వరరెడ్డి, ఆళ్ల ప్రసాద్ రెడ్డి, ఉద్ధంటి సురేష్, బండి వేణు, ఎల్ఐసి శివ, యలమంద, ఆర్టీసీ శ్రీను, చంద్రశేఖర్, తుంగం ఝాన్సీ, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారం కోసం "జగనన్నకు చెబుదాం"

## కృష్ణాజిల్లా కలెక్టర్ పి రాజబాబు



ఉయ్యూరు, ప్రజా పాలన, అక్టోబర్ 18: ప్రజా సమస్యలకు మెరుగైన పరిష్కారంతో పాటు వారిలో సంతృప్తి స్థాయి పెంపొందించేందుకు ప్రభుత్వం" జగనన్నకు చెబుదాం" ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు.జగనన్నకు చెబుదాం మండల స్థాయి ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం బుధవారం స్థానిక కాకర్ల కన్వెన్షన్ హాల్ నందు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ , ఎమ్మెల్యే కొలుసు పార్ధసారథి, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో కలిసి నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారమే అంతిమ లక్ష్యం అన్నారు. సమస్యల పరిష్కారం కొరకు ప్రజలు కలెక్టరేట్ వరకు రాకుండా మండలంలోనే అధికారులతో కలిసి "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఈ మేరకు జిల్లాలో ప్రతి బుధవారం, శుక్రవారం మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, తెలిపారు. ఇందులో భాగంగా ఈరోజు వుయ్యూరు లో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీలు, ఇదివరకు పెండింగ్ లో ఉన్నవి క్రోడీకరించుకుని, వాటి పరిష్కారానికి జిల్లా అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి, అర్జీదారులతో మాట్లాడి, సెల్ఫీ తీసుకుని, తగిన విచారణ నిర్వహించి, నిబంధనల మేరకు పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారానికి జిల్లా అధికారులే గ్రామాలకు వెళు తున్నందువల్ల ప్రజల్లో సంతృప్తి పెరుగుతుందన్నారు. జగనన్నకు చెబుదాం మండలాల్లో నిర్వహిస్తుండడం వల్ల చాలా సమస్యలు పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. ఉయ్యూరు పట్టణం లో కాకర్ల కన్వెన్షన్ హాల్లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మండల పరిధిలో రోడ్లు, డ్రైనేజీలు, భూ సమస్యలపై ఎక్కువగా అర్జీలు అందాయన్నారు. ఈ క్రమంలో జాయింట్ కలెక్టర్, డిఆర్వో ఉయ్యూరు మండలంలో జగనన్నకు చెబుదాం పెండింగ్ అర్జీలతోపాటు, రీఓపెన్ కేసులు, అసంతృప్తి కేసులకు సంబంధించి అధికారులు తీసుకున్న చర్యలపై నమీక్షించారు.జగనన్నకు చెబుదాం" అర్జీలు ఉయ్యూరు మున్సిపల్ పరిధిలో లబ్ధిదారులకు స్థలాలు కేటాయించిన నాగన్న గూడెం జగనన్న కాలనీ రోడ్డు జాతీయ రహదారి వద్ద నుండి అభివృద్ధి చేయాలని కోరుతూ స్థానిక కౌన్సిలర్ గుంజా సుధాకర్ బాబు తదితరులు అర్జీ సమర్పించారు.ఉయ్యూరు లో కాటూరు రోడ్లో హనుమాన్ నగర్ కాలనీవాసులు తామ నివసిస్తున్న 583/2 సర్వే నెంబరులో గల ఇంటి స్థలాలు 22%ఖ% జాబితా నుండి తొలగించాలని కోరుతూ జంపాన నరసింహారావు తదితరులు అర్జీ సమర్పించారు. అర్జీల నమోదుకు ప్రత్యేకంగా కంప్యూటర్లతో రిజిస్ట్రేషన్ డెస్క్ ఏర్పాటు చేశారు. అర్జీదారులు కోసం కుర్చీలు ఏర్పాటు చేసి త్రాగునీటి సౌకర్యం కల్పించారు. ముందుగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం,ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సంపూర్ణ పోషణ మాసోత్సవ శిబిరాలను సందర్శించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు చిరుధాన్యాలతో తయారుచేసిన వంటకాలు ప్రదర్శించారు. మహిళలకు అవగాహన కల్పించారు.మండల తాసిల్దారు మస్తాన్, ఎంపీడీవో విమాదేవి కార్యక్రమ ఏర్పాట్లు పర్యవేక్షించారు.ఉయ్యూరు మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు డిఆర్ఓ పెద్ది రోజా, ఆర్డీవో విజయ్ కుమార్, జడ్పీ సీఈవో జ్యోతి బసు, మున్సిపల్ కమిషనర్ వి. వెంకటేశ్వరరావు, జిల్లా అధికారులు డ్వామా పిడి జీవి సూర్యనారాయణ, డి ఆర్ డి ఏ పిడి పిఎస్ఆర్ ప్రసాద్,డి ఎల్ డి ఒ సుబ్బారావు, డీఎస్ఓ పార్వతి, డీఈవో తాహెరా సుల్తానా, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకరణలో కాండ్రకోట నూకాలమ్మ తల్లి



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం కాండ్రకోటలో వేంచేసియున్న శ్రీ నూకాలమ్మ అమ్మవారు దేవి శరన్నవరాత్రి మహెూత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు శ్రీమహాలక్ష్మి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు.శ్రీ మహాలక్ష్మి దేవి లోక స్థితికారనిగా ధన,ధాన్య, ధైర్య,విజయ, విద్య,సౌభాగ్య, సంతాన,గజలక్ష్మీల రూపంలో వరాలు ప్రసాదించే అష్టలక్ష్మి సమిష్టి రూపమైన అమృత స్వరూపిణిగా నూకాలమ్మ అమ్మవారు శ్రీ మహాలక్ష్మీ దేవిగా దర్శనము ఇచ్చారు.ఈ సందర్భంగా అమ్మవారిని పలువురు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా మహిళా శక్తి కమిటీ సభ్యులందరికీ చీరలు బహుకరించిన డాక్టర్ పాలూరి బోసు బాబు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.: కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 18: జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆదేశాలతో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు అతిథిగా హాజరై బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మహిళల చైతన్య రథయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్లస్టర్ ఇంచార్జి బస్వా చినబాబు రథయాత్ర కమిటీ పాలూరి బోసు బాబు, దాపర్తి సీతారామయ్య, హాజరై గ్రామంలో మహిళలతో ఇంటింటికీ తిరిగి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు పురస్కరించు కొని మహిళా శక్తి కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ పాలూరి బోసు బాబు జ్యోతుల నెహ్రూ గారి ధర్మపత్ని జగ్గంపేట రూరల్ బ్యాంక్ మాజీ చైర్మన్ జ్యోతుల మణి చేతుల మీదుగా మహిళా శక్తి కమిటీ సభ్యులందరికీ చీరలు బహుకరించారు. ఈసందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ జగన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలు మానుకుని రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టి యువతకు ఉద్యోగ కల్పనకు పాటుపడాలని ఎస్వీఎస్ అన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ 1500/- లు, తల్లికి వందనం కింద చదువుకునే పిల్లలు అందరికి సంవత్సరానికి రూ 15000/- లు, దీపం పథకం కింద సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఉచితం, అదే విధంగా జిల్లా పరిధిలో బస్సు ప్రయాణం ఉచితం తదితర సంక్షేమ పథకాలు తెలుగుదేశం పార్టీ అధికారం వచ్చిన మొదటి వంద రోజుల్లోనే ప్రవేశపెడుతుంది అని, కాబట్టి వచ్చే 2024 ఎన్నికల్లో చంద్రబాబుని ముఖ్యమంత్రిని గా జ్యోతుల నెహ్రూ ను ఎమ్మెల్యేగా చేసుకోవాలనిప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళా శక్తి పోలినాటి ధర్మానందకుమారి, నకిరేడ్డి సూర్యవతి, రాపాక లక్ష్మి, గొల్లవిల్లి శ్రీదేవి, తిప్పన సత్యవతి, ఎల్లాటి అమ్మాజీ, చెక్క మరియా, గెద్దాడ సత్యవేణి, గొల్లవిల్లి వరలక్ష్మి, పాఠంశెట్టి వెంకటలక్ష్మి, ఇ ర్రిపాక గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## జ్యోతుల నెహ్రూ జన్మదినం పురస్కరించుకుని జగ్గంపేట సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు



కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 18: స్థానిక కాకినాడ రోడ్ లో గల షిరిడి సాయిబాబా మందిరం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నెహ్రూ జన్మదినం పురస్కరించు కుని రాష్ట్ర టిడిపి కార్యదర్శి యస్వి యస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారి శెట్టి భద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతులనెహ్రూ పాల్గొని సాయిబాబా వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ప్రియతమ నాయకుడు జ్యోతులనెహ్రూ పుట్టినరోజు సందర్భంగా అట్టహాసంగా జన్మదిన వేడుకలు నిర్వహించేవారుమని మా అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుతో 40 రోజులుగా చెయ్యని నేరానికి శిక్ష అనుభవిస్తున్న కారణంగా నెహ్రూ ఆదేశంతో జన్మదిన వేడుకలు రద్దు చేసుకున్నామని చంద్రబాబు జ్యోతుల నెహ్రూ ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జీనుమణి బాబు, పాండ్రంగి రాంబాబు, దాపర్తి సీతారామయ్య, రేఖ బుల్లి రాజు, వేములకొండ జోగారావు, విడుదల అర్జునరావు, మండపాక అప్పన్న దొర, సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ, అడబాల సింగరయ్య, దిండి రాజు, మండిగ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



















## బాలబాట డెవలప్మెంట్ ఆర్గనైజర్లకు నిత్య అవసరసరుకులు పంపిణీ

### కార్డ్స్ సంస్థ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ సుబ్బారావు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 18 (ప్రజా పాలన ప్రతినిధి.) గ్రామీణ ప్రాంతాలలో పేద విద్యార్థులకు బాలబాట ఏర్పాటు చేసి విద్యాపరంగా సహాయం అందిస్తున్నాము అని కార్డ్స్ సంస్థ పల్నాడు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ %+%. సుబ్బారావు అన్నారు. మంగళవారం నరసరావుపేట, ముప్పాళ్ళ మండలాల బాలబాట డెవలప్మెంట్ ఆర్గనైజర్లకు ప్రొవిజన్ డిస్ట్రిబ్యూషన్ కు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడినారు. ఈ కార్యక్రమం స్థానిక నరసరావుపేట బస్టాండ్ దగ్గర %టూ.ు% కాలనీ నందు ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమమునకు నరసరావుపేట మండల కోఆర్డినేటర్ నూనె ప్రకాశరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ గత ఇరవై మూడు సంవత్సరాలుగా బాలల విద్య అభివృద్ధికి బాలబాటలు పనిచేస్తున్నాయని ప్రతి యేడాది పేద విద్యార్థులను గురుకులాల్లో చేరడం ద్వారా వారికి మెరుగైన విద్య అందడం ద్వార డ్రాప్ఔట్ సంఖ్య తగ్గి కనీస విద్య అర్హత స్థాయికి ఎదుగుతారు అని ఆయన అన్నారు. అనంతరం గ్రామాలలో పని చేస్తున్న బాలబాట డెవలప్మెంట్ ఆర్గనైజర్లకు నిత్య అవసరసరుకులు పంపిణీ చేయడం జరిగింది.

## మాల మహానాడు ముప్పాళ్ళ మండల అధ్యక్షుడిగా శావా చంద్ర



పల్నాడు జిల్లా నరసరావుపేట అక్టోబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి.): సత్తెనపల్లి పట్టణంలోని నియోజకవర్గ అధ్యక్షుడు గుంటూరు ఆశీర్వాదం,పట్టణ అధ్యక్షులు కూచిపూడి జాన్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాతీయ అధ్యక్షులు (మాల మహానాడు) గోళ్ళ అరుణ్ కుమార్,రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు డా గోదా జాన్ పాల్ చేతుల మీదుగా మాల మహానాడు ముప్పాళ్ళ మండల అధ్యక్షులుగా ఇరుకు పాలెం గ్రామానికి చెందిన శావా చంద్ర ని నియమించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్తెనపల్లి నియోజకవర్గంలో ఆయా రాజకీయ పార్టీలలో ఉన్న మాలలంతా ఏకం అవ్వాలని ఈరోజు గ్రామపంచాయతీ సర్పంచ్ దగ్గర నుండి ఈ దేశ ప్రధాని వరకు అయా రాజకీయ పార్టీలలో పదవులు అనుభవిస్తున్నావంటే కారణం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం అని, అటువంటి రాజ్యాంగపు హక్కులను కాల రాస్తున్న పాలక పక్షాలపై పోరాటం చేయాలంటే పేద బడుగు బలహీన వర్గాలంతా ఏకమవ్వాల్సిన సమయం ఆసన్నమైందని దానిలో భాగంగా ముప్పాళ్ళ మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాలలో మాలలు ఎక్కడైతే ఉన్నారో వారి సమస్యలు వాటి పరిష్కారాలకై కృషి చేసేందుకు ఇరుకుపాలెం గ్రామానికి చెందిన శావా చంద్ర ను ఏకగ్రీవంగా ఎంపిక చేస్తూ ప్రతి గ్రామంలో గ్రామ కమిటీతో పాటు మండల కమిటీలను పూర్తి చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పనిచేయాలని గ్రామ గ్రామాన అంబేద్కర్ ఆలోచన విధానంతో ఆయన ఆశయాల కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు ధారా హేమాప్రసాద్, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కోండ్రు విజయ్ ,మాల మహానాడు ఉద్యోగ సంఘాల అధ్యక్షులు మాలే మరియదాసు, నరసరావుపేట నియోజకవర్గం యూత్ అధ్యక్షులు శావ సామ్యేలు, జాస్తి నాగమల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు ...

## పాదయాత్ర చేసే భవానీలకి ధర్మవరంలో భిక్ష ఏర్పాటు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: ప్రత్తిపాడు,కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ సత్తెమ్మ తల్లి గుడి దగ్గర దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో గత 6 సంవత్సరాల నుండి వివిధ ప్రాంతాల నుండి బెజవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు పాదయాత్రగా వెళ్లే భవానీలకు గ్రామంలో కొంతమంది సహకారంతో భిక్ష ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ అన్నవరం నుండి రాజమండ్రి వరకు ఆటోలో మరియు ద్విచక్ర వాహనాలపై వెళ్లి పాదయాత్ర చేసే భవానీలకు పార్సిల్ రూపంలో అందచేస్తున్నామని తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో వంటలు చేయడానికి సత్తెమ్మ తల్లి గుడి వీధికి చెందిన 50 మంది మహిళలు సహాయం చేస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ మహొత్తర కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన దాతలు చింతల లోవరాజు,నిమ్మకాయల సత్తిబాబు,శివ కర్రీ శీను,రామకృష్ణ, పేశెట్టి సూరిబాబు,బొల్లు వెంకట్రావు,కొండపల్లి సింగన్న,దాసం నానాజీలని పలువురు అభినందిస్తున్నారు.

## కల్పవృక్ష వాహనంపై రాజమన్నార్ అలంకారంలో శ్రీ మలయప్ప



తిరుమల, అక్టోబర్ 18 (ప్రజాపాలన న్యూస్): తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన బుధవారం ఉదయం శ్రీ మలయప్పస్వామి కల్పవృక్ష వాహనంపై రాజమన్నార్ అలంకారంలో దర్శనమిచ్చారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల గోష్ఠితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది.

కల్పవృక్ష వాహనం – ఐహిక ఫల ప్రాప్తి

క్షీరసాగరమథనంలో విలువైన వస్తువులెన్నో ఉద్భవించాయి. వాటిలో కల్పవృక్షం ఒకటి. ఈ చెట్టు నీడన చేరిన వారికి ఆకలిదప్పులుండవు. పూర్వజన్మస్మరణ కూడా కలుగుతుంది. ఇతర వృక్షాలు తాము కాచిన ఫలాలు మాత్రమే ప్రసాదిస్తాయి. అలాకాక కల్పవృక్షం కోరుకున్న ఫలాలన్నింటినీ ప్రసాదిస్తుంది. అటువంటి కల్పవృక్ష వాహనాన్ని అధిరోహించి నాలుగో రోజు ఉదయం తిరుమాడ వీధులలో భక్తులకు తనివితీరా దర్శనమిచ్చాడు శ్రీనివాసుడు. రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు సర్వభూపాల వాహనంపై స్వామివారు అభయమిచ్చాడు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఎ.వి.ధర్మారెడ్డి, పలువురు బోర్డు సభ్యులు, జేఈవో సదా భార్గవి, సివిఎస్వో నరసింహ కిషోర్ ఇతర అధికారులు పాల్గొన్నారు..

## క్రీడా స్ఫూర్తికి నిలయంగా భీమిలి కేజీబివి పాఠశాల..: ప్రిన్సిపాల్ గంగా కుమారి



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 18:భీమిలి కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాల క్రీడా స్ఫూర్తికి నిలయంగా నిలుస్తుందని, విద్యార్థులకు క్రీడలలో ప్రత్యేక తర్ఫీదు నివ్వడంతో అనేక విజయాలు పాఠశాల సొంతం చేసుకుందని ప్రిన్సిపాల్ గంగా కుమారి తెలియజేసారు. గుంటూరు జిల్లా, మేడికొండూరు మండలం, జిల్లా పరిషత్ పాఠశాలలో ఈనెల 16,17 తేదీలలో జరిగిన అండర్ 14 సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి టెన్నీస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ లో భీమిలి కస్తూరిభా గాంధీ బాలికలు విన్నర్ గా నిలిచి పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారని అన్నారు. ఈ సందర్భంగా పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ప్రిన్సిపాల్ గంగా కుమారి అభినందనలు తెలియజేసారు. బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గా ఇదే పాఠశాలకు చెందిన బి. ప్రవల్లిక ఎంపిక కావడం మరొక విశేషమని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలలో కూడా పిఈటి వై. వరలక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేక కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో క్రీడలు ద్వారా కూడా మంచి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. అందుకే విద్యార్థులకు స్పోర్ట్స్ లో ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి పిఈటి పర్యవేక్షణలో పెడుతున్నామని అన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో పాఠశాల ఉపాధ్యాయులు కూడా ఉన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఈనెల 28న క్రోసూరులో జాబ్ మేళా



పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి) డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ వారి అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జాబ్ మేళను నిర్వహిస్తున్నారు. పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కే. సంజీవరావు మాట్లాడుతూ పెదకురపాడు నియోజకవర్గ శాసనసభసభ్యులు నంబూరి శంకర్ రావు అధ్వర్యంలో అక్టోబర్ నెల 28-10-2023 వ తేదిన, జిల్లా పరిషత్ హై స్కూల్, క్రోసూరు , పల్నాడు జిల్లా నందు జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మెగా జాబ్ మేళా యొక్క గోడ పత్రికలను నంబూరి శంకర రావు, పెదకురపాడు నియోజకవర్గ శాసనసభసభ్యులు బుధవరం వారి కార్యలయం నందు ఆవిస్కరించారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేసించి ఎంఎల్ఏ శంకర్ రావు మాట్లాడుతూ, పల్నాడు జిల్లా పరిసర ప్రాంత యువతి యువకులు అందరూ ఈ జాబ్ మేళా లో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవలసిందిగా తెలియజేశారు. ఈ జాబ్ మేళాకు సుమారు 13 కంపెనీలు పాల్గొంటున్నాయి, ఉదాహరణకు గ్రీన్ టెక్ ఇండస్ట్రి, స్కిల్ క్రాఫ్ట్,యోకోహెూమా హైవే టయర్స్, హెటిరో డ్రగ్స్ మరియు ఏజిరటిఆర్ఎస్ ఐడర్ట్ పలు రకాల కంపెనీలు హాజరవుతున్నాయి అని తెలియజేసారు. జీతం వారి విద్యార్హతను బట్టి సుమారు 10,000 - 30,000 రూపాయల వరకు ఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమనికి పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కే. సంజీవరావు, ఏడిఎస్డిఓ %జ.ఎష్ట్ర%. రామాంజనేయులు మరియు డిపిఓ. రవీంద్ర నాయక్ పిడి.డిఆర్డిఏ మరియు తదితర అధికారులు పాల్గొన్నారు .ఈ జాబ్ డ్రైవ్ కు ఎస్ఎస్సి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బి.టెక్, డిప్లొమా, ఫార్మసి, మరియు పి.జి విభాగముల వరకు చదువుకున్నటు వంటి 18-45 సం.ల వయసు గల నిరుద్యోగ యువతి యువకులు వారి యొక్క బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు మరియు పాస్ పోర్ట్ ఫోటో తో నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కాగలరు.

చిరునామా: తేదీ :- 28-10-2023

సమయం :- ఉదయం 9:00 నుండి సాయంత్రం 04:00 వరకు ఇంటర్వ్యూలు జరుగును.

స్థలం :- జిల్లా పరిషత్ హై స్కూల్, క్రోసూరు, పల్నాడు జిల్లా

సంప్రదించవలసిన నంబర్లు: కృపానందం: 9581794605 , రామకృష్ణ రెడ్డి: 8074393466, ఖాదర్ బాష: 9440988148

ఔత్సాహిక యువతి యువకులు ముందుగా www.apssdc.in అనే వెబ్ సైట్ నందు రిజిస్టర్ చేసుకోగలరు. మరిన్ని వివరములకు పైన తెలిపిన నంబర్లను సంప్రదించగలరు. గమనిక: రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోనటువంటి యువతీ యువకులు జాబ్ డ్రైవ్ జరుగు ప్రదేశం నందు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని గమనించగలరు.

## చెరుకు రైతును ప్రభుత్వం ఆదుకోవాలి: టిడిపి డిమాండ్



వెదురు కుప్పం ప్రజా పాలన న్యూస్. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం పెరుమళ్ళపల్లికి చెందిన డి. రాజారెడ్డి రైతు సుమారు 2.5 ఎకరా చెరుకు తోట విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో దగ్ధమైంది విషయం తెలుసుకున్న టిడిపి మండల అధ్యక్షులు కే.లోకనాథ్ రెడ్డి, టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి వెదురుకుప్పం క్లస్టర్ ఇంచార్జి పి.మోహన్ మురళి పేరుమలపల్లి రైతు రాజారెడ్డి పొలం వద్దకు వెళ్లి చెరుకు తోట దగ్ధమైన ప్రదేశాన్ని పరిశీలించారు అనంతరం టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి క్లస్టర్ ఇంచార్జి పి మోహన్ మురళి మాట్లాడుతూ విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతోనే చెరుకు తోట దగ్ధమైందని అన్నారు తక్షణమే ప్రభుత్వ స్పందిస్తూ రైతుకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రైతుకు టిడిపి మద్దతు తెలుపుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో పెరుమాలపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు చెంగల్ పందురెడ్డి,బూత్ కమిటీ కన్వీనర్ రామకృష్ణారెడ్డి, మండల కార్యదర్శి వెంకటేష్, యూనిట్ ఇంచార్జి శ్రీరాములరెడ్డి, నాదముని చిన్నమ్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి పైపులైన్ల కనెక్షన్లు సరిగా లేవు: బిజెపి



నందిగామ అక్టోబర్ 18 ప్రజా పాలన ప్రతినిధి నియో జకవర్గంలోని పలు గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం నుం డి వచ్చినటువంటి నిధులతో జలజీవన్ పథకం పేరు తో ప్రతి ఇంటికి ఉచిత మంచినీటి కుళాయిని అంది స్తున్నారు ఈ నేపథ్యంలో ఎవరైతే కాంట్రాక్టర్స్ ఉంటా రో వారు కోటానుకోట్లు బిల్లులు చేసుకుంటూ రోడ్లమీ ద పైపులైన్ ల కోసం ఎక్కడపడితే అక్కడ గుంటలు పెట్టి వాటిని కనీసం పూడ్చటం లేదు అదేవిధంగా కొ త్త పైపు కలెక్షన్ల ఇవ్వకుండా పాత పైపు లు కలెక్షన్లలో కలిపి పంపులు వేస్తున్నారు ఈ పనులు కరెక్ట్ గా లేవ ని ఆరు డబ్ల్యు ఆఫీస్ నందు బిజెపి నాయకులు విన తి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఈ పనులు ఎవరైతే చేస్తున్నారో వారు కరెక్ట్ గా చేయాలని, వీటిపై తగు చర్యలు తీసుకోవాలని భార తీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందన్నారుఈ కా ర్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పులిపాటి లక్ష్మణరా వు. కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య. కటుకూరి సుందర్రావు. బుర్ర వెంకట్రావు. వీసం రాఘవ. పరసా వెంకటేశ్వరావు. చిరుమామిళ్ల శ్రీనివాసరావు. ముఖ పాటి నరసింహారావు. కొత్త సాంబశివరావు. ఊటుకూ రు సత్యనారాయణ. దొడ్డ నాగేశ్వరరావు. కిరణ్. చి ట్టెం వెంకటనారాయణ. పబ్బతి ప్రసాద్. కేతేపల్లి ప్ర సాదు. సుంకర ఆరోగ్య నాధుడు. చింతోటి రవి. వం దేమాతరం అశోకు. ఎర్ర గొర్ల లక్ష్మణ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సందర్శించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ అక్టోబర్ 18 ప్రజాపాలన ప్రతినిధి నియో జకవర్గంలోని కంచల పేరకలపాడు తదితర గ్రామా లలో జగనన్న సురక్ష ఆరోగ్య కేంద్రాలను స్థానిక ఎమ్మె ల్యే మొండితోక జగన్మోహన్ రావు పరిశీలించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆరోగ్యం విషయం లో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. సురక్ష శి బిరాలకు అనూహ్య స్పందన లభించడంతో వైద్య శి బిరాలను మరింత విస్తృతం చేశామని పేర్కొన్నారు. ఇక్కడకు వస్తున్న వారికి కార్పొరేట్ తరహాలో వైద్య సేవలు అందిస్తున్నారని, ఇద్దరు స్పెషాలిటీ వైద్యులు, ఇద్దరు మెడికల్ ఆఫీసర్స్, ఒక కంటి వైద్యుడు అం దు బాటులో ఉంటున్నారని వెల్లడించారు. వీటిని సద్విని యోగం చేసుకోవాలని సూచించారుప్రతి ఒక్కరిని స్పె షాలిటీ వైద్యులు పరీక్షించి అవసరమైతే మందులు రాస్తున్నారని, ప్రతి మందును ఒక కవర్ లో పెట్టి, ఎ ప్పుడు వేసుకోవాలో రాసి ఇస్తున్నారని వెల్లడించారు. ఒకవేళ ఆస్పత్రిలో చికిత్స అవసర మైతే ఆరోగ్యశ్రీ నె ట్ వర్క్ ఆస్పత్రులు, ప్రభుత్వాస్పత్రికి రిఫర్ చేస్తున్నా రని, ప్రజారోగ్యం పట్ల సీఎం జగనన్నకు ఉన్న ప్రత్యేక శ్రద్ధకు ఇది నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో స్థా నిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## జయమ్మకు నివాళి అర్పిస్తున్న రాష్ట్ర మహిళా నాయకురాలు కృప లక్ష్మి



ప్రజా పాలన న్యూస్ . చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురు కుప్పం మండలంలోని పెరుమాళ్ళ పల్లెలో అనారోగ్యంతో మృతి చెందిన జయమ్మకు నివాళులర్పిస్తున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి కుమార్తె కృపా లక్ష్మి, తెలిసిన వెంటనే వచ్చి పరామర్శించి ఆ కుటుంబాన్ని ఓదాచారు. అదేవిధంగా వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులకు ఈ కుటుంబాన్నికి ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని తెలియజేశారు. వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు కామసాని పద్మనాభరెడ్డి, జడ్పిటిసి సభ్యులు సుకుమార్, సింగల్ విండో చైర్మన్ లోకనాథ్ రెడ్డి, పెరుమాళ్ల పల్లి సర్పంచ్ శశి ఆనంద్ రెడ్డి, మారేపల్లి సర్పంచ్ అనుబురాస అశోక్, మిట్టపల్లి శంకర్ రెడ్డి, అప్ప స్వామి రెడ్డి,గృహ సారధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

ఏర్పేడు ప్రజా పాలన న్యూస్: ఏర్పేడు మండలం, చెల్లూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల వైఎస్ఆర్సిపి ఇన్చార్జి గున్నేరు. కిషోర్ రెడ్డి ముఖ్యఅతిథిగా సమావేశానికి హాజరయ్యారు. జగనన్న ఆరోగ్య సురక్షిత కార్యక్రమాన్ని ఆరోగ్య ప్రధానిగా భావిస్తూ ప్రజలందరూ వైద్యాన్ని ప్రతి ఒక్క కుటుంబానికి అందించాలని ఉద్దేశంతో కార్యక్రమాన్ని భారత దేశంలో కెల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రవేశ పెట్టడం జరిగింది. దీనిని ఆంధ్రప్రదేశ్లో ఉండే ప్రతి నిరుపేద కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు వైద్యం అందాలనే ఉద్దేశంతో జగనన్న ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టడం జరిగింది. ప్రతి ఒక్కరూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేస్తున్నాను. సర్పంచ్ జనార్ధన్ తులసి రాము ధనయ మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# నాపై అఘాయిత్యం చేయబోయిన ప్రభుదాసుని కఠినంగా శిక్షించాలి: ధూళిపాళ్ల బాధితురాలు



సత్తెనపల్లి: ప్రజాపాలన : ఆడబిడ్డకు అన్యాయం జరిగితే అండగా ఉండాల్సింది పోయి.. నిందితుల వైపు కన్నా లక్ష్మీనారాయణ అనే ఆయన కొమ్ము కాస్తున్నారని, మీ బిడ్డ అయితే ఇలాగనే చేస్తావా., మా దళిత ఆడబిడ్డల ఓట్లు నీకు అవసరం లేదా అంటూ సత్తెనపల్లి మండలం దూళిపాళ్ల ఎస్సీ కాలనీకి చెందిన బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో తన ఆవేదన వెలిబుచ్చారు. ఈ సందర్భంగా బాధితురాలు గొలమాల జ్యోతి మాట్లాడుతూ స్థానికుడైన గొలమాల ప్రభుదాసు అర్ధరాత్రి సమయంలో నాపై అఘాయిత్యానికి ఒడిగట్టబోగా ప్రతిఘటించానని అనంతరం ఈ సంఘటనపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానన్నారు. వారు పరిశీలించి నిందితునిపై కేసు నమోదుచేసారన్నారు. దీంట్లో రాజకీయ పార్టీలకు సంబంధం ఏముందని, నాకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిస్తున్నానని, న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నా న్నారు. అయితే కన్నా లక్ష్మీనారాయణ దళిత మహిళలకు, బాధితులకు అండగా ఉండాల్సింది పోయి నేరస్తులను వెనకేసుకొ స్తున్నారని కన్నీటిపర్యంత మయ్యారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాబురావు మాట్లాడుతూ దళిత మహిళకు అన్యాయం జరిగితే కేసు పెట్టిందని, పోలీసులు చట్టుపకారం వ్యవహరిస్తున్నారని ఈ విషయంలో మంత్రి అంబటి రాంబాబుకి ఎలాంటి సంబంధం లేకపోయినా సీనియర్ నాయకులు కన్నా లక్ష్మీనారాయణ, మాల మహానాడు నాయకులు మంత్రిపై చౌకబారు విమర్శలు చేయటం సరికాదన్నారు. నేరస్తులను కాపాడటానికి సత్తెనపల్లి వచ్చారా అని ఆయన ప్రశ్నించారు. పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలక జైపాల్ మాట్లాడుతూ నీ కోడలే నీపై కేసు పెట్టిందని, ఇంట్లో ఆడబిడ్డకే న్యాయం చేయలేని నువ్వు.. మంత్రి అంబటిని విమర్శిస్తావా, నిందితుల వైపు కొమ్ము కాస్తావా, దళిత ఆడబిడ్డకు అన్యాయం చేస్తావా..? అంటూ కన్నా పై మండిపడ్డారు. క్రిమినల్స్ కు కొమ్ముకాస్తూ ఉంటే సత్తెనపల్లి నుంచి తరిమికొడతామని హెచ్చరించారు. సమావేశంలో వైఎస్ఆర్ సీపీ ఎస్సీ నాయకులు తదితరులు ఉన్నారు.

## విద్యారంగ సమస్యలపై ముఖ్యమంత్రి పరిష్కరించాలి

**బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్**



కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి :కర్నూలు జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు తక్షణమే పరిష్కరించాలని బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్ డిమాండ్ ఛేశారు.మంగళవారం నాడు పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్ మాట్లాడుతూ ఈ నెల 19 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు ఎమ్మిగనూరు నియోజకవర్గ పర్యటన సందర్భంగా జిల్లాలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. కర్నూలు జిల్లాలో బి.సి.,ఎస్.సి,ఎస్.టి వసతి గృహాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాలలో అరకొర వసతులతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా వ్యాప్తంగా నాడు నేడు కార్యక్రమం కింద విద్యార్థులకు వసతి గృహాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.అన్ని రంగాలలో వెనుకబడిన కర్నూలు పశ్చిమ ప్రాంతంలో వలస నివారణ చర్యలు చెప్పట్టి,వారి కుటుంబాల లోని విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల ఫీజుల నుండి రాయితీ కల్పించాలని కోరారు. ప్రధానంగా ఎమ్మిగనూరులో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అన్ని రంగాల కోర్సులను ప్రవేశపెట్టి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ప్రతీ మండలానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.నాడు నేడు ద్వారా విద్యాలయాలు అభివృద్ధి అని చెప్పి నేడు పాఠశాల విలీనం పేరుతో గ్రామీణ విద్యార్థులను ప్రాథమిక విద్యకు సైతం దూరం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతీ సంవత్సరం నూతన జబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి నేడు జబ్ లేని క్యాలండర్ తో నిరుద్యోగులను నట్టేటముంచడాని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు తక్షణమే ఎన్నికలో ఇచ్చిన హామీలను అమలు చేసి జిల్లాలో పర్యటించాలని కోరారు.

## ప్రజారోగ్యానికే ఆరోగ్య సురక్ష: ఎంపీపీ లతా బాలాజీ నాయుడు



కార్వేటినగరం ప్రజాపాలన ప్రతినిధి : ప్రజా ఆరోగ్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ లతా బాలాజీ నాయుడు పేర్కొన్నారు. కార్వేటినగరం పంచాయతీ ఆఫీస్ ఆవరణలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో వైద్య సిబ్బంది పలువురికి మధుమేహం రక్తపోటు జీర్ణం కోస తదితరు వ్యాధులు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ ధనంజయ వర్మ గారు మాట్లాడుతూ కనీస వైద్యం పొందలేని వారందరూ కూడా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లతా బాలాజీ నాయుడు సర్పంచ్ ధనంజయ వర్మ మండల కన్వీనర్ శేఖర్ రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం గోపి ఎంపీటీసీ దేశమ్మ పట్నం ప్రభాకర్ రెడ్డి ఎంపిటిసి మురుగయ్య సర్పంచ్ సుందర్ రాజ్ ఆదాం సచివాలయ సిబ్బంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దళితులకి సామాజిక న్యాయం జగనన్నతోనే సాధ్యం: తిరుపతి ఎంపీ గురుమూర్తి




ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ బస్సు యాత్ర జరగనున్న నేపథ్యంలో ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాలకి సంబందించిన సన్నాహాక సమావేశం నేడు నెల్లూరు కస్తూరిభా పాఠశాల ఆవరణంలోని రవీంద్రనాథ్ ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దళితులందరూ ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని అందుకు కారణం గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మాత్రమే కాకుండా రాజకీయ పదవులలో ప్రాధాన్యం లాంటి ఎన్నో మేళ్లను పొందడమే కారణమని అన్నారు.విద్య, వైద్యం, ఉపాధి లాంటి ఎన్నో కార్యక్రమాలు నేడు కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా అమలవుతున్నాయని ఇవి ఇలాగే కొనసాగాలి అంటే మరో సారి జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని తెలియజేసారు.దళితులకి సామాజిక న్యాయం జగనన్నతోనే సాధ్యమని బస్సు యాత్ర ద్వారా మనకు జరిగిన మేళ్ళన్ని ప్రజలకి వివరించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అందరం కలిసికట్టుగా పని చేయవలసిన సమయం ఆసన్నమైనదని సభా వేదికగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మేరుగ నాగార్జున, ఎమ్మెల్యేలు కిలివేటి సంజీవయ్య, వెలగపల్లి వరప్రసాద రావు, ఎమ్మెల్సీ మేరుగ మురళి, బల్లి కళ్యాణ్, మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ, షెడ్యూల్ కులాల కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




## బాబు కోలుకోవాలంటూ.. ఆలయాల్లో పూజలు,101 టెంకాయలు కొట్టిన టిడిపి నేతలు

**మేము సైతం- బాబు కోసమంటూ.. నినదించిన ఎస్టీలు**



ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి : తప్పుడు కేసులతో, అక్రమ అరెస్టుతో జైలులో నిర్బంధంగా ఉన్న టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్షేమంగా ఉండాలని, త్వరగా బయటకు రావాలని ఆకాంక్షిస్తూ... మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఎమ్మిగనూరు పట్టణంలో.. టిడిపి ఎస్టీ సెల్ నాయకులు ఎరుకల మారెన్న ఆధ్వర్యంలో... మునిసిపల్ ఏడవ వార్డు (ఎరుకల కాలనీ)నందు గల"శ్రీ శ్రీ గద్దె రాళ్ల మాతా మారెమ్మ దేవాలయం"లో.. పూజలు నిర్వహించి 101 టెంకాయలు కొట్టారు. అనంతరం ఎస్టీ ఎరుకల సామాజిక వర్గానికి చెందిన వారు"మేము సైతం బాబు కోసం" అంటూ నినదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎస్సీ ఎస్టీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ దళిత గిరిజనులను నట్టేట ముంచారని వచ్చే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. దళిత, గిరిజనులు సైకో పోవాలి, సైకిల్ రావాలని కోరుకుంటున్నారని, చంద్రబాబుపై ఎన్ని కుట్రలు కుయుక్తులు పన్నిన అంతిమ విజయం తెలుగుదేశం పార్టీదేనన్నారు. ఈ కార్యక్రమంలో... కదిరికోట ఆదెన్న, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు, ఎరుకల మారెన్న, రుద్రాక్షల రంగన్న, టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు కే. ఎం.డి. అబ్దుల్ జబ్బర్, ఆఫ్గాన్ వలిభాష, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని, సప్లయర్స్ బంగారప్ప, దర్జీ మోషన్న, యస్. సాల్మన్, జాలవాడి ఏసన్న, పందికోన సురేష్ , టిడిపి ఎస్టీ సెల్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పోలి నాంచారమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి ఘనంగా పూజా కార్యక్రమాలు



ఏర్పేడు ప్రజాపాలన న్యూస్.: ఏర్పేడు మండలం, కోబాక గ్రామం లో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ పోలి నాంచారమ్మ తల్లి ఆలయంలో గురువారం ఉదయం అమ్మవారికి ఘనంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. అమ్మవారి ఆలయంలో ప్రతి సంవత్సరం పెళ్లిళ్లు ఘనంగా చుట్టుపక్కల గ్రామాల వారు జరుపుకుంటూ ఉంటారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటూ భక్తులు వివిధ మోక్కులను సమర్పించుకుంటూ ఉంటారు. అమ్మవారి అనుగ్రహం వలన ప్రజలకు కొంత మేలు జరుగుచున్నది అని భావిస్తూ, అమ్మవారికి కానుకలు, ముక్కులు సమర్పిస్తూ ఉంటారు. చుట్టుప్రక్కల గ్రామాల వాళ్ళకి ఏదైనా కీడు జరిగితే అమ్మవారికి పూజా కార్యక్రమంలో నిర్వహించడం వలన అవి తొలగిపోతున్నట్లు భావిస్తూ, భక్తులు జన సందోహంగా తరలి వెళ్లి ముక్కులు తీర్చుకుంటూ ఉంటారు. ఈ ఆలయ పూజా కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్త చిన్నప్ప నాయుడు, కోపం సర్పంచ్, వైఎస్ఆర్సిపి కార్యకర్త చెంగల్ రాయులు, పూజారి వెంకటేష్, పాత వీరాపురం జయచంద్ర మరియు గ్రామస్తులు అదరూ పాల్గొన్నారు.

## ధనలక్ష్మి దేవి అలంకారములో నాల్గోవ రోజు బోయకొండ గంగమ్మ భక్తులకు దర్శనం



చౌడేపల్లి మండల, అక్టోబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి):: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం గా విరజల్లుతున్న కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిక బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు జరుగుచున్న దసరా ఉత్సవాలు నాలుగో రోజు 18.10.2023 ధనలక్ష్మి దేవి అలంకారం లో భక్తులకు దర్శనం ఇచ్చిన ఉభయదారులు వరలక్ష్మి, పి.శ్రీనివాసులు శ్రీకృష్ణ జ్యువెలర్స్ పుంగనూరు అదేవిధంగా స్వప్నమ్మ రవి కుమార్ రెడ్డి బండేనా గ్రూప్ ఆఫ్ నర్సరీ అంగళ్లు శాంతమ్మ, ఎన్ గంగిరెడ్డి వర్ష ట్రెండింగ్ కంపెనీ పుంగనూరు కే.రాజేంద్ర బాబు, కే.సంధ్య 3జి మొబైల్స్ పుంగనూరు గీత దేవి కే.లంబారం పుంగనూరు రేఖ అండ్ రామ్ లాల్ పుంగనూరు ఉభయ దారులు పాల్గొన్నారు. దేవస్థానం చైర్మన్ వి.నాగరాజు రెడ్డి మరియు ధర్మకర్తలు మండలి వారి ఆధ్వర్యంలో దసరా మహోత్సవములు అత్యంత వైభవముగా నిర్వహించడము జరిగింది. ఉభయదారులలో గణపతి హోమం, చండీ హోమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణ అధికారి దేవస్థాన అర్చకులు సిబ్బంది పాల్గొని వారికి తీర్థప్రసాదాలు అందజేసి అమ్మవారి దర్శన భాగ్యంలు కల్పించారు.

## డిప్యూటీ సీఎం నారాయణ స్వామిని విమర్శించే స్థాయి వంగలపూడి అనితకు లేదు : సర్పంచ్ ఆదం



కార్వేటినగరం, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామిని విమర్శించే స్థాయి వంగలపూడి అనితకు లేదని ఎస్సీ నాయకులు బుధవారం కార్వేటినగరం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఫైర్ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి నిజాయితీపరుడని రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి నమ్మిన బంటు అని అలాంటి మచ్చలేని నాయకుడి పై తెలుగుదేశం పార్టీకి మహిళ వంగలపూడి అనిత ఉద్దేశపూర్వకంగా దుర్భాషలాడడం తగదని ఆయన అన్నారు. అనిత చరిత్ర మొత్తం రాష్ట్ర ప్రజలకు తెలుసని , తన కుటుంబ వివరాలు ఏ రోజు బయట పెట్టలేదని , అలాంటి నువ్వు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామిని విమర్శించడం నీకు అర్హత లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ సీపీ నాయకులు బాలాజీ నాయుడు గారు మండల కన్వీనర్ శేఖర్ రాజు , సర్పంచ్ ధనంజయవర్మ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం గోపి ఎంపీటీసీ మురుగయ్య దేశమ్మ పట్నం ప్రభాకర్ రెడ్డి శేఖర్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పబ్లిక్ టాయిలెట్స్ ళ్యాణమండపం ముందు కాకుండా వేరే చోట ఏర్పాటు చేసుకోవాలి: బిజెపి నాయకులు





నందిగామఅక్టోబర్18ప్రజాపాలనప్రతినిధి పట్టణంలో చందర్లపాడు బస్టాండ్ వద్దనున్న టీటీడీ కళ్యాణమం డపం గేటు ముందు మున్సిపల్ శాఖ వారు పబ్లిక్ టా యిలెట్స్ ను ఏర్పాటు చేశారు ఆ టాయిలెట్స్ ను రాం గ్ ప్లేస్ లో పెట్టారని టీటీడీ కళ్యాణ మండపంలో ప్రతి రోజు ఏదో ఒక ఫంక్షన్ జరుగుతూనే ఉంటుంది ప్రజ లకు తీవ్రమైన ఇబ్బందులు కలగజేస్తాయని అదే విధంగా శ్రీ సుఖ శ్యామలాంబ సమేత శ్రీ రామలింగే శ్వ ర స్వామి కళ్యాణం నిర్వహించుకుని ప్రతిసంవత్సరం కూడా పారువేట మండపం వద్దకు వచ్చే ఆన వాయి తీ ఉన్నది ఒక ప్రక్క కళ్యాణ మండపం మరోపక్క స్వామివారి పారువేట మండపం ఈ రెండిటికి కూడా ఇబ్బంది అదే విధంగా డ్రైనేజీ సౌకర్యం కూడా లేదు కావున ఈ టాయిలెట్స్ ను అక్కడనుండి వెంటనే తొ లగించాలని ప్రజలకు అవసరమైన చోట ఆమోదయో గ్యమైన చోట వాటిని నిర్మించాలని భారతీయ జనతా పార్టీ కమిషనర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పులిపాటి లక్ష్మణరా వు. కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య. కటుకూరి సుందర్రావు. బుర్ర వెంకట్రావు. వీసం రాఘవ. పరసా వెంకటేశ్వరావు. చిరుమామిళ్ల శ్రీనివాసరావు. ముఖ పాటి నరసింహారావు. కొత్త సాంబశివరావు. ఊటుకూ రు సత్యనారాయణ. దొడ్డ నాగేశ్వరరావు. కిరణ్. చిట్టెం వెంకటనారాయణ. పబ్బతి ప్రసాద్. కేతేపల్లి ప్ర సాదు. సుంకర ఆరోగ్య నాథుడు. చింతోటి రవి. వందే మాతరం అశోకు. ఎర్ర గొర్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొ న్నారు


## బాలాజీ డోర్స్ అండ్ ప్లైవుడ్ షాప్ పూర్తిగా దగ్ధమవ్వ డం బాధాకరం: మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ అక్టోబర్ 18 ప్రజా పాలన ప్రతినిధిపట్టణ పరిధిలో పాత బస్టాండ్ సెంటర్ నందు బుధవారం అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన శ్రీ బాలాజీ డోర్స్ అండ్ ప్లైవుడ్ షాపునుమాజీ శాసనసభ్యురాలు తంగి రాల సౌమ్యస్థానిక తెదేపా నేతలతో కలసి సంఘటన స్థలాన్ని ఆ పరిసర ప్రాంతాలను పరిశీలించి వారి కు టుంబ సభ్యులను పరామర్శించారు వారికి కొండంత ధైర్యాన్ని చెప్పారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ అగ్నిప్రమాదం పూర్తిగా ఆస్తి నష్టం అవటం చాలా బాధాకరమని సుమారుగా కోటి రూపాయల వరకు నష్టం వాటిల్లినదన్నారుమెండే రాంబాబుకి కలిగిన ఆస్తి నష్టం ఎవరు తీర్చలేనిది. ఆ భగవంతుడు ఆయన కు మనోధైర్యాన్ని కలగజేయాలని కోరుకున్నారు



## వైజాగ్ లో "భగవంత్ కేసరి" ర్యాంపేజ్.!




నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా యంగ్ హీరోయిన్ శ్రీలీల ఓ ముఖ్యమైన పాత్రలో దర్శకుడు అనీల్ రావిపూడి తెరకెక్కించిన భారీ యాక్షన్ అండ్ ఎమోషనల్ డ్రామానే "భగవంత్ కేసరి". మరి తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్ గా రిలీజ్ కాబోతున్న ఈ చిత్రంపై మంచి హైప్ నెలకొంది. ఇప్పటివరకు వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ అంతా కూడా ఓ రేంజ్ లో హిట్ అవ్వగా ఇక రిలీజ్ డేట్ కోసం అంతా ఎదురు చూస్తున్నారు. మరి భగవంత్ కేసరి మేనియా అయితే వైజాగ్ లో మరో లెవెల్లో ఉందని చెప్పాలి. రేపు అక్టోబర్ 19 రిలీజ్ డేట్ నాడు వైజాగ్ లో మొత్తం సింగిల్ స్క్రీన్ లో 40కి పైగా షోస్ ఉంటే అన్ని షోస్ కూడా ఈ చిత్రానికి హౌస్ ఫుల్స్ పడిపోయాయి. దీనితో విశాఖలో బాలయ్య ఫ్యాన్స్ ఎంత ఫైర్ లో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే రెండు హిట్స్ కొట్టిన బాలయ్య దీనితో మూడో హిట్ కొట్టి హ్యాట్రిక్ తో దూసుకెళ్లాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

## రెండేళ్ల పుకార్లకు ఫుల్ స్టాప్ పెట్టిన మాస్ రాజా



మాస్ మహారాజా రవితేజ ప్రస్తుతం తన తాజా చిత్రం టైగర్ నాగేశ్వరరావు ప్రమోషన్ లో బిజీగా ఉన్నారు. దసరా కానుకగా ఈ వారంలోని ప్రేక్షకుల ముందుకు రాబోతున్న టైగర్ నాగేశ్వరరావు ప్రమోషన్స్ సందర్భంగా తన ఫ్యూచర్ ప్లాన్స్ మరియు పలు ఆసక్తికర విషయాల గురించి మీడియాతో ముచ్చటించిన సందర్భంగా క్లారిటీ ఇచ్చాడు. గత రెండు సంవత్సరాలుగా మలయాళం మూవీ రీమేక్ లో పవన్ కళ్యాణ్ తో కలిసి రవితేజ నటించబోతున్నాడని వార్తలు వస్తున్నాయి. అందులో పవన్ కళ్యాణ్ కి అభిమానిగా రవితేజ కనిపించబోతున్నాడని కూడా ప్రచారం జరిగింది. అయితే రెండేళ్ల నుండి క్లారిటీ ఇవ్వని రవితేజ టైగర్ నాగేశ్వరరావు సినిమా ప్రమోషన్స్ సందర్భంగా ఆ విషయంపై స్పందించాడు. పవన్ కళ్యాణ్ గారితో సినిమా అంటూ వచ్చిన పుకార్లు తన వద్దకు వచ్చాయని.. అయితే అలాంటిది ఏమీ లేదని క్లారిటీ ఇచ్చాడు. పవన్ కళ్యాణ్ తో సినిమాకి ఒక మంచి కథతో ఎవరైనా దర్శకుడు వస్తే నటించేందుకు సిద్ధంగా ఉన్నట్లుగా పేర్కొన్నాడు. ఇతర హీరోలతో కలిసి నటించే విషయంలో తనకు ఎలాంటి ఇబ్బంది లేదు అని మరోసారి క్లారిటీ ఇచ్చాడు. ఇటీవల మెగాస్టార్ చిరంజీవితో కలిసి వాల్తేరు వీరయ్య సినిమాలో నటించిన రవితేజ భవిష్యత్తులో మరింత మంది స్టార్ హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకునేందుకు రెడీగా ఉన్నట్లుగా పేర్కొన్నాడు.

ఆ మధ్య బాలకృష్ణతో కూడా తాను సినిమా చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్లుగా ఒక టాక్ షో లో పేర్కొన్నాడు. కనుక రవితేజ నుంచి త్వరలో బ్యాక్ టు బ్యాక్ మల్టీస్టారర్ సినిమాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇక రవితేజ టైగర్ నాగేశ్వరరావు సినిమా విషయానికి వస్తే పాజిటివ్ బజ్ తో విడుదల కాబోతుంది. దసరా కానుకగా బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి సినిమా కూడా విడుదల కాబోతుంది. కనుక బాలయ్యతో కచ్చితంగా పోటీ తీవ్రంగానే ఉంటుంది. అంతేకాకుండా విజయ్ నటించిన లియో సినిమాను కూడా దసరా కానుకగా అదే తేదీన విడుదల చేయబోతున్నారు. ఈ త్రిముఖ పోటీలో గెలుపు ఎవరిది అనేది తెలియాలంటే మరో రెండు రోజులు వెయిట్ చేయాల్సిందే.

## 'లియో'పై మెగా ఫ్యాన్స్ గుస్సా



'లియో' సినిమాలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఉన్నాడు అంటూ కొద్ది రోజులుగా జోరుగా ప్రచారం సాగుతున్న సంగి తెలిసిందే. అయితే ఈ రూమర్ మొదట చిన్నగానే మొదలైంది. కానీ ఆ తర్వాత మరింత ఎక్కువ అయిపోవడంతో అంతా నిజమేనని అంతా అనుకున్నారు. ముఖ్యంగా మెగా ఫ్యాన్స్ అయితే మెంటల్‌గా ఫిక్స్ అయిపోయారు. కానీ ఇప్పుడు దీనిపై క్లారిటీ వచ్చేసింది. ఇది నిజం కాదని తెలిపోయింది. దీంతో ఈ విషయమై మెగా ఫ్యాన్స్ కాస్త గరమ్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిగో క్లారిటీ వివరాల్లోకి వెళితే.. 'లియో' సినిమా మరో రోజులో రిలీజ్ కానుంది. మూవీటీమ్ గత కొద్ది రోజులుగా ప్రమోషన్ పనుల్లో బిజీగా ఉన్నారు. అయితే చిత్రంలో చరణ్ ఉన్నాడంటూ, 'కోబ్రా' అనే పాత్ర అంటూ చాలా ఎక్కువగా ప్రచారం సాగింది. అయితే ఈ రూమర్స్‌ను అడిషనల్ ప్రమోషన్ కింద మూవీటీమ్ లెక్కేసినట్టుంది! మూవీలో రామ్ చరణ్ ఉన్నాడా లేదా అనే విషయాన్ని ఇన్ని రోజుల పాటు క్లారిటీ ఇవ్వకుండా సినిమాపై భారీ బజ్ క్రియేట్ చేసింది. దర్శకుడు లోకేశ్ కనకరాజ్ కూడా వరుసగా ఇంటర్వ్యూలు ఇచ్చారు కానీ.. దీనిపై సైలెన్స్ మైంటైన్ చేస్తూనే వచ్చాడు. సినిమాకు ఎలాగో ప్రమోషన్ వస్తోంది కాబట్టి.. అనవసరంగా మాట్లాడి ఓపెన్ అవ్వడం ఎందుకు అనేది యూనిట్ ఆలోచించినట్టుంది! అడిషనల్ పబ్లిసిటీ ఎందుకు వదిలేయడం అని భావించిందేమో! ఇక సినిమాకు ఒక్క రోజు ఉంది అనగా.. ఇప్పుడు సడెన్‌గా క్లారిటీ ఇచ్చారు. దీంతో చరణ్ ఫ్యాన్స్ నిరాశ పడుతున్నారు. చరణ్ లేదని తెలియడంతో ఫ్యాన్స్ హర్ట్ అవుతున్నారు. అసహనం వ్యక్తం చేస్తున్నారు. తమ హీరోను వాడుకుని పబ్లిసిటీ పొందారు విమర్శిస్తున్నారు. ఇంతకాలం ఈ విషయంపై మేకర్స్ ఎందురు రెస్పాండ్ అవ్వలేదని ప్రశ్నిస్తున్నారు. చిన్న రూమర్‌ను కావాలనే మూవీటీమే పెద్దది చేసిందని అంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. రామ్‌చరణ్ పేరుతో పబ్లిసిటీ తెచ్చుకున్నారని అంటున్నారు. ఒకరంగా మెగా ఫ్యాన్స్ బాధలో అర్థం ఉందనే చెప్పాలి. మేకర్స్ కూడా ఇంత కాలం దాచి ఇప్పుడు ఓపెన్ అయితే ఎలా.. చరణ్ పేరు వాడుకుని తెలుగులో భారీ బజ్ క్రియేట్ చేసినట్లైంది! ఒకరంగా ఇక్కడ లోకేశ్-దళపతి ఇమేజ్‌తో లియోకు హైప్ ఉన్నప్పటికీ.. ఇప్పుడు ఇంతటి స్థాయిలో లో రావడానికి కారణం చరణ్ పేరు ఉండటమనే చెప్పాలి. అందుకే ఇప్పుడు చరణ్ లేదని తెలియడంతో మెగా ఫ్యాన్స్ కాస్త కోపంగా ఉన్నారని తెలుస్తోంది!

## పవన్ కళ్యాణ్ నయా లుక్ వైరల్.!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా ప్రస్తుతం పలు భారీ చిత్రాలు చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రాల్లో దర్శకుడు హరీష్ శంకర్ తో చేస్తున్న చిత్రం "ఉస్తాద్ భగత్ సింగ్" లో తాను రీసెంట్ గానే జాయిన్ అయ్యి ఇప్పుడు మళ్ళీ చిన్న బ్రేక్ లో ఉన్నారు. ఇక ఈ గ్యాప్ లో తన పాలిటిక్స్ పరంగా బిజీగా ఉన్న పవన్ ఈ కొన్ని రోజులు అయితే బయట పెద్దగా కనిపించలేదు. ఉస్తాద్ భగత్ సింగ్ కి ప్రిపేర్ చేసి ఉన్న లుక్ నుంచి ఇప్పుడు పవన్ బయటకి వచ్చినట్టుగా లేటెస్ట్ పిక్స్ తో అయితే తెలుస్తుంది. పవన్ కళ్యాణ్ అయితే మళ్ళీ క్లీన్ షేవ్ లోకి వచ్చేసారు. దీనితో ఉస్తాద్ సహా ఓజి చిత్రాలు రెండిటికీ కూడా బ్రేక్ ఇచ్చినట్టేనా అని అనిపిస్తుంది. ఇప్పటివరకు అయితే ఈ రెండు సినిమాల్లో దేనికి కూడా క్లీన్ షేవ్ లుక్ లో కనిపించింది లేదు. మరి ఇది ఏ సినిమా కోసం అనేది పక్కన పెడితే పవన్ ఫ్రెష్ లుక్ మాత్రం ఫ్యాన్స్ లో వైరల్ గా మారింది.



## రాజమండ్రి బ్రిడ్జి ట్రైన్ సీన్ కి ఏడాదా?



మాస్ మహారాజా కథానాయకుడిగా 'టైగర్ నాగేశ్వరరావు' బయోపిక్ లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. టైటిల్ పాత్రలో మాస్ రాజా కనిపించబోతున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు సినిమాపై అంచానా లు భారీగా పెంచేసాయి. మాస్ రాజా తొలిసారి బయోపిక్ చేయడంతో ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ కనిపిస్తుంది. టీఎన్ ఆర్ పాత్రలో మాస్ రాజా ఎలా మెప్పించబోతాడు? అన్న ఎగ్జైట్ మెంట్ కనిపిస్తుంది. వాస్తవ కథలో చాలా సవాళ్లే ఉండంతో రవితేజ ట్రాన్సపర్మేషన్.. పెర్ఫార్మెన్స్ ఎలా ఉండబోతుంది? అంటూ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే కొన్నిరకాల ఛేజింగ్ ల గురించి చిత్ర యూనిట్ రివీల్ చేసింది. తాజాగా మరో ఇంట్రెస్టింగ్ ఛేజింగ్ ని చిత్ర దర్శకుడు వంశీం పంచుకున్నారు. ఈ సినిమాలో మేకింగ్ పరంగా సవాల్ విసిరిన సన్నివేశం ఏదంటే? రాజమండ్రి బ్రిడ్జిసీన్ అన్నారు. గోదావరి బ్రిజ్ ..దానిపై ట్రైన్ సన్నివేశాన్ని రీక్రియేట్ చేయడం కోసం చాలా కష్టపడాల్సి వచ్చింది. డీఓపీ.. ఫైట్ మాస్టర్..ఆర్ట్ డిపార్ట్ మెంట్ అందరూ నా విజన్ కి తగ్గట్టు అద్భుతంగా పనిచేసారు. నేను ఆ సన్నివేశం ఎలా ఉండాలనుకున్నానో? అలాగే నాకు ఔట్ ఫుట్ ఇచ్చారు. 20 సీక్వెన్స్ తీయడానికి 20 రోజులు సమయం పట్టింది. దాన్ని గ్రాఫిక్స్ వర్క్ పూర్తి చేయడానికి ఏకంగా ఏడాది సమయం పట్టింది. ఆ సీన్ కోసం అంతగా పనిచేయాల్సి వచ్చింది. ఏడాదంతా ఓ టీమ్ దానపై పనిచేస్తే గానీ పూర్తి చేయలేకపోయారు. అందులో అంత వాస్తవకత కనిపిస్తుంది. చాలా నేచురల్ గా ఉంటుందా సీన్. రాజమండ్రి బ్రిడ్జిపై రన్నింగ్ ట్రైన్ ఎలా ఉంటుందో? అచ్చంగా సినిమాలో అదే సన్నివేశం కనిపిస్తుంది. ఎక్కడా గ్రాపిక్స్ చేసినట్లు అనిపించదు. విజువల్ గా ఆ సీన్ చాలా బాగుటుంది. సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది' అని అన్నారు. ఈపాన్ ఇండియా చిత్రం దసరా కానుకగా ఈనెల 20న రిలీజ్ అవుతోన్న సంగతి తెలిసిందే.

## టాప్ లో ట్రెండ్ అవుతోన్న వెంకటేష్ 'సైంధవ్' టీజర్

విక్టరీ వెంకటేష్ హీరోగా తాజాగా యువ దర్శకుడు శైలేష్ కొలను తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ థ్రిల్లింగ్ పాన్ ఇండియా మూవీ సైంధవ్. ఈ మూవీలో శ్రద్ధ శ్రీనాధ్ హీరోయిన్ గా నటిస్తుండగా కీలక పాత్రల్లో నవాజుద్దీన్ సిద్దిఖీ, బేబీ సార, ఆర్య, యాండ్రియా, ముకేశ్ రుషి, రుహాణి




శర్మ తదితరులు నటిస్తున్నారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్న ఈ మూవీ రానున్న 2024 సంక్రాంతి కానుకగా ఆడియన్స్ ముందుకి జనవరి 13న రానుంది. ఇక ఈ మూవీ యొక్క టీజర్ ని నిన్న గ్రాండ్ గా ఈవెంట్ ద్వారా లాంచ్ చేసారు మేకర్స్. మంచి యాక్షన్ థ్రిల్లింగ్ హంగులతో పాటు ఆకట్టుకునే విజువల్స్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఫైట్స్, వెంకటేష్ సూపర్ యాక్టింగ్, డైలాగ్స్ తో అలరించిన ఈ టీజర్ ప్రస్తుతం 7 మిలియన్ వ్యూస్ తో యూట్యూబ్ లో టాప్ లో ట్రెండ్ అవుతోంది. కాగా సంక్రాంతికి రిలీజ్ కానున్న తమ మూవీ కూడా అందరినీ ఆకట్టుకుని బాక్సాఫీస్ వద్ద పెద్ద విజయం అందుకుంటుందని మేకర్స్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com. PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.